Reg.No. H. 634 Andhra Janatha Hyderabad. 4 పేజీలు 7 నయా పైసలు

లాసా, పెకింగ్ నగరాల మధ్య విమాన సర్వీస్

హాంకాంగ్, ఏప్రిల్ 20

టిబెట్ రాజధాని లాసా, పెకింగ్ నగరాలమధ్య ఇటీవల విమాన సర్వీస్ ప్రారంభించబడినట్టు నవచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

నేపాల్ సరిహద్దు సమీపంలో ఉన్న షిగాట్సెకు కొత్తగా రైళ్వే లైను వేయటానికి కూడా కృషి జరుగుతున్నదట.

ఆంధ్రజనత

సంపుటి 4 సంపాదకుడు: కె. యన్. సుబ్రహ్మణ్యం సంచిక 277

హైదరాబాద్, మంగళవారం 21-4-1959

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.

తయారు చేయువారు:

Research Chemical Laboratories
Post Box No. 913, Madras.

కేంద్ర ప్రభుత్వ పరోక్ష పన్ను ప్రతిపాదనలు సవరణ

తూర్పు సరిహద్దులలో సైన్యాలకు పూర్తి అధికారాలు

లోక్‌సభలో ప్రధాని శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

భారత దేశం తూర్పు సరిహద్దులన్నీ సమిలిటరీ అధీనం చేయబడినవనీ ఆయా ప్రాంతాలలోని పోలీసు శాఖలు కూడా సైన్యం ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తున్నాయనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

సైనిక దళాలను ఫలానా చోట ఉంచటమూ లేక మరోచోట కాపలాగా నియమించటమూ అనే విషయాలన్నీ మిలిటరీ అధికారులే నిర్ణయిస్తారని ఆయన అన్నారు.

గత నెల పాకిస్తాన్ దళాలు జరిపిన కాల్పుల ఫలితంగా ఎవరూ మరణించ లేదనీ, ముగ్గురుగాయపడటం మాత్రం జరిగిందనీ, అంతకు మునుపు విదేశాంగ వ్యవహారాల ఉప మంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ ఒక ప్రశ్నకు సమాధానంలో తెలియజేశారు.

పాకిస్తాన్ దళాలు కాల్పులు జరిపిన సందర్భాలలో తుపాకులతో సమాధానం చెప్పవచ్చునని మన సైన్యాలకు ఉత్తర్వులు ఇవ్వబడినట్టు కూడా శ్రీ నెహ్రూ వెల్లడించారు.

అసఫ్‌నగర్ ఉపఎన్నికకు పోలింగ్ కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 20

రాష్ట్ర అసెంబ్లీ స్థానానికి అసఫ్ నగర్ నియోజకవర్గం నుంచి జరిగే ఉపఎన్నికకు సంబంధించి వచ్చే మే నెల పదవ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందనీ, అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ బాలట్ పత్రంపై గుర్తు పెట్టే పద్ధతి ప్రకారం ఓటింగ్ జరుగుతుందనీ నేడిక్కడ వెలువడిన ప్రభుత్వ పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

నిర్బంధంగా పొదుపు మొత్తాల సేకరణ

కేంద్ర ప్రభుత్వం పథకాన్ని పరిశీలిస్తున్నట్టు శ్రీ నందా వెల్లడి

అహమ్మదాబాద్, ఏప్రిల్ 20

అభివృద్ధి ప్రణాళికల కోసం నిధులను సేకరించటానికి గాను, నిర్బంధ పొదుపు మొత్తాల సేకరణ పథకాన్ని అమలు జరపాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నట్టు కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ నందా నేడు ఇక్కడ వెల్లడించారు.

ప్రభుత్వం ఇది వరకు కూడా ఈ పథకాన్ని పరిశీలించినదనీ, పథకం అమలు జరపటానికి ప్రభుత్వం సుముఖంగానే ఉన్నదనీ విలేఖరుల ప్రశ్నకు శ్రీ నందా జవాబులు ఇచ్చారు సూత్రప్రాయంగా దాన్ని ఆమోదించటం కూడా జరిగినదని ఆయన తెలియజేశారు.

దలైలామాకు సారనాథ్‌లో ఘన స్వాగతం

సారనాథ్, ఏప్రిల్ 20

టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామాకు వేట ఉదయం సారనాథ్‌లో ఘన స్వాగత మివ్వబడినది.

బెనారస్ మహారాజా ఆయనకు స్వాగతం చెప్పారు.

తర్వాత ప్రఖ్యాత సారనాథ్ బౌద్ధ పీఠానికి చెందిన ప్రముఖ సన్యాసులు ఆయనకు పరిచయం చేయబడ్డారు.

దలైలామా రేపు ఉదయం ముసోరీ వెళుతుంటారు.

ఖండసారి చక్కెరపై ఎక్సైజ్ సుంకం తగ్గింపు

లోక్ సభలో ఆర్థిక మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

గత ఫిబ్రవరి నెలలో ప్రతిపాదించబడిన పరోక్ష పన్నులు, కోటి రూపాయల మేరకు తగ్గించబడ నున్నట్టు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు

ఖండసారి చక్కెరపై లేక్ ఎక్సైజ్ పన్నును, అదనపు సుంకాన్ని తగ్గించినట్టు శ్రీ దేశాయ్ ప్రకటించారు. ఖండసారి చక్కెర పారిశ్రామికులు పన్నులభారాన్ని గూర్చి విజ్ఞాపనలు చేసుకొన్న ఫలితంగా ఈ చర్యగైకొనబడినది.

ఎక్సైజ్ పన్నుల సహాయం లేకుండా సంవత్సరానికి 75 టన్నులకు మించకుండా నూనెను ఉత్పత్తి చేసే యూనిట్లకు వసూలు చేయబడుతుంది. ఇందువల్ల చిన్న తరహా విక్రయబుల్ మాపే ఉత్పత్తిదార్లకు అధికారులు హెచ్చు మొత్తాలను నిర్ణయిస్తారనే భయం తొలగిపోతుంది.

కృత్రిమ పట్టు వస్త్రాల విషయమై రూం గుడ్డపై ఎక్సైజ్ పన్ను అర్థణా మంచి అను వయా పైసలకు పెంచినట్లుగా మరమగ్గాలపై పన్ను రేట్లు మొదటి షిఫ్టుకు 50 రూపాయలు. రెండవ షిఫ్టుకు 85 రూపాయలు. మూడవ షిఫ్టుకు 20 రూపాయల వరకు పెరిగాయి మొదటి నాలుగుమరమగ్గాలు మాత్రం మినహాయించబడినవి అయితే మినహాయింపు సౌకర్యాన్ని పెద్ద యూనిట్లకు కూడా వర్తింప జేయటం వల్ల అధిక లాభాలు పొందటానికి అవకాశం ఏర్పడుతుంది. అందువల్ల ఈ మినహాయింపు సౌకర్యం నాలుగు మగ్గాలుమాత్రమే ఉండి, ఒకే షిఫ్టు పని చేసే యూనిట్లకు మాత్రమే వర్తింపజేయాలని నిశ్చయించ బడినది. అయితే కొత్తగా మగ్గాలకుమించనియూనిట్లకు మొదటి నాలుగు మగ్గాలు ఒక షిఫ్టుకు మించకుండా పని చేసేటట్లయితే ఈ మినహాయింపు వర్తించే అవకాశం కల్పించబడినది అని ఆయన అన్నారు

గత ఫిబ్రవరి నెల 28 వ తేదీన ప్రతిపాదించబడిన పన్నులు అమలులోకి వచ్చేటట్టు చేసే ఫైనాన్స్ బిల్లును ప్రతిపాదించిన సందర్భంలో శ్రీ మొరార్జీ పైవిషయాలను వెల్లడించారు.

ప్రత్యక్ష పన్నులకు సంబంధించి శ్రీ మొరార్జీ దేశాయ్ ఏ విధమైన తగ్గింపులు మినహాయింపులు ప్రస్తావించలేదు. ప్రత్యక్ష పన్నులను గూర్చి పైవేట్ రంగంలో విమర్శలను ఆయన ఖాతరు చేయలేదు.

కంపెనీ లాభాలపై పన్ను విధింపును తగ్గించే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు.

బిల్లుపై జరిగిన చర్చలో పలువురు సభ్యులు ఆర్థిక మంత్రి చేసిన పన్నుల ప్రతిపాదనలు సరిగా ఆలోచించకుండా తొందరపడి చేసినవని విమర్శించారు. ఒక సభ్యుడు ఈ కొత్తపన్నులను అమలు పరచటం యేడాదివరకు వాయిదా వేయాలన్నారు. మరోసభ్యుడు అసలు పరోక్ష పన్నులు విధించనే రాదన్నారు.

యూకుత్‌పూరాలో ప్రకాశం హాల్‌కు ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 20

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ఈరోజు సాయంకాలం ఇక్కడి యాకుత్‌పూరాలోని రెయిన్ బజారులో ప్రకాశం హాలుకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ హాలును స్థానిక ప్రముఖుడు, దాత శ్రీ సరసు శివరెడ్డి 11 వేల వ్యయంచేసి నిర్మించి ఇచ్చారు. ముసిసిపల్ పార్కు ప్రక్కనే ఉన్న ఈ భవనానికి స్థలాన్ని మరో దాత శ్రీ హుస్సేనుజ్జమాన్ దానమిచ్చారు.

నేటి ప్రారంభోత్సవసభకు హైదరాబాదు మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ అధ్యక్షత వహించారు.

దాతల తరపున భవనాన్ని కార్పొరేషన్‌కు అప్పగిస్తూ ముఖ్యమంత్రి తన అందుబాటులో ఉన్నంతలో నగర ప్రజలకు వీలైనన్ని అధిక సౌకర్యాలను కల్పించటానికి ప్రయత్నిస్తున్నందుకు కార్పొరేషన్‌ను ప్రశంసించారు. ప్రకాశం అనేది భారతదేశ చరిత్రలో ప్రముఖ స్థానాన్నాక్రమించిన పేరనీ, ఈ వాడలో ఉండే బాలురు ఈ గ్రంథాలయం, ఆటస్థలంతో లాభంపొందనవారై ఆ మహానాయకుని గుణాలను అలవరచుకోగలరని ముఖ్య మంత్రి ఆశాభావాన్ని ప్రకటించారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మాట్లాడుతూ ఈ వాడలో ప్రకాశం హాలు అనేది నిర్మింపబడటం హైదరాబాద్ నగరంలో వివిధ మతాల వారిమధ్య సామరస్యపు అట్టిపడుతున్న దనటానికి నిదర్శనమని అన్నారు.

శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ రోషనలీ కూడా ప్రసంగించారు. శ్రీ అన్సీలాల్ కృతజ్ఞతలు తెల్పారు.

హార్టర్ నియామకం: అమెరికాలో హర్షం

సెనేట్ ఆమోదంకూడా త్వరలోనే లభించవచ్చునట

వాషింగ్‌టన్, ఏప్రిల్ 19

జాన్ ఫాస్టర్ డల్లెస్ స్థానే పదవీ స్వీకారంచేయనున్న క్రిస్టియన్ హార్టర్‌ను అమెరికాలోని అన్నివర్గాలు సమర్థించినాయి అతని రాజకీయ ప్రత్యర్థులు కూడాఅతనినిఈ సందర్భంలో అమితంగా అభినందించారు.

గత 6 సంవత్సరాలుగా డల్లెస్ చేసిన అమోఘమైన సేవను ఎంతగా శ్లాఘిస్తున్నారో అంతగాను ప్రజలు హార్టర్‌ను ప్రస్తుతం అభినందిస్తున్నారు.

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ చేసిన నిన్నటిరోజున ఎన్నుకోబడిన హార్టర్ నియామకాన్ని సెనేట్‌కూడా త్వరలోనే బలపరుస్తుందని భావింపబడుతున్నది.

బొలీవియాలో తిరుగుబాటు

పరిస్థితి ప్రస్తుతం అదుపులోనే ఉన్నట్టు ప్రభుత్వ ప్రకటన

బొలీవియా, ఏప్రిల్ 19

రాజధానిలో సైనిక తిరుగుబాటును జరపటానికి చేయబడిన సన్నాహాలను బొలీవియా ప్రభుత్వం అణచివేసిందనీ నేడిక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

తిరుగుబాటుదారులు రేడియో స్టేషన్‌ను ఆక్రమించుకున్నారనీ, కొన్ని అధికార భవనాలపైన రాడి జరిపారనీ తెలుస్తున్నది.

రెండుగంటలసేపు తిరుగుబాటుదారులకు, ప్రభుత్వ సేనలకు మధ్య తీవ్ర పోరాటం జరిగింది. తుపాకుల కాల్పులు నగరం అంతటా మారుమ్రోగి పోయినాయి

విమానాలు ఆకాశంలో విహరించినాయి. అనేకమంది ప్రజలు పైన సంఘటనలో గాయపడ్డారు.

తెల్‌గేడ్, ఏప్రిల్ 19

ప్రధాని చౌ ఎన్ లై యుగోస్లావ్ ప్రభుత్వంపై కొన్ని విమర్శలు చేసినందుకు అసెంబ్లీ నుంచి యుగోస్లావ్ రాజకీయ ప్రతినిధులు నేడు వాకౌట్ చేశారు.

బందరు ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు ఘనవిజయం

కమ్యూనిస్టు, డెమోక్రాటిక్ పార్టీలు ఏకమై బలపరచిన స్వతంత్ర అభ్యర్థిపై 6 వేల ఓట్ల మెజారిటీ

(ఆంధ్రజనత ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 20

బందర్ నియోజకవర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాళ్ళబండి అచ్యుతరామయ్య 6201 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి, స్వతంత్ర అభ్యర్థి శ్రీ పి. శోభనాచలపతిరావుకు మధ్య ముఖాముఖి పోటీ జరిగింది. స్వతంత్ర అభ్యర్థిని కమ్యూనిస్టులు, డెమోక్రాట్స్ బలపరచారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. వి. రమణయ్య నాయుడు మృతి కారణంగా ఈ ఉపఎన్నిక అవసరమైనది.

కాంగ్రెస్ నుంచి చెన్నారెడ్డి వర్గం వారు విడిపోయిన తర్వాత జరిగిన తొలి ఉపఎన్నిక ఇది.

ఈ ఉపఎన్నికలో ఉభయ అభ్యర్థుల తరపున అన్నిపార్టీలకుచెందిన అగ్రనాయకులు భారీయెత్తున ప్రచారం సాగించారు,

ఓట్ల వివరాలు ఈవిధంగాఉన్నాయి: డాక్టర్ అచ్యుతరామయ్య (కాం) 23,046.

శ్రీ పి. శోభనాచలపతిరావు (స్వ) 16,845.

పి. టి. ఐ. విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు: సుమారు 60 వేలమంది ఓటర్లుఉన్నా ఈ నియోజకవర్గంలో 65 శాతానికిమించి ఓట్లు పోలైనవి.

ఓటర్లకు పి.సి.సి. అధ్యక్షుని కృతజ్ఞత

ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించినందుకు బందరు నియోజకవర్గం ఓటర్లకు పి.సి.సి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి నేడు కృతజ్ఞతలు తెలిపారు.

పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో రంగారెడ్డి కాంగ్రెస్ నుంచి తిరుగుబాటు దారులు నిష్క్రమించి డెమోక్రాటిక్ పార్టీ అనే పేరుగల కొత్త పార్టీ స్థాపించుకొన్నప్పటికాంగ్రెస్ పలుకుబడి కాని, ప్రతిష్ఠకాని ఎంతమాత్రం దెబ్బతిన లేదని అన్నారు "పార్టీ సిద్ధాంతాలను, విధానాలను కార్యక్రమాన్ని బట్టి ఏది మంచిదో ఎదిగా దోటర్లునిర్ణయించారని, అందు కాంగ్రెస్‌ను గెలిపించారని నేను అగలను" అన్నారాయన.

హైదరాబాద్ నగరంలోని అసఫ్ నగర్ నియోజక వర్గం ఓటర్లు కూడా రానున్న ఉప ఎన్నికలో మచిలీపట్టణం ఓటర్ల వలెనే కాంగ్రెస్‌ను గెలిపిస్తారని శ్రీ రంగారెడ్డి ఆశాభావం ప్రకటించారు.

మీర్ ఆలం చెరువులో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 20

మీర్ ఆలం చెరువులో ఈదటానికి వెళ్ళినన్న మునిగిపోయిన ఇద్దరు విద్యార్థుల శరీరాలను 18 గంటల నిర్విరామ కృషి తర్వాత నగర పోలీసులకు చెందిన డైవర్లు నేడుబయటకు తీశారు

ఇంతవరకు తెలిసిన సమాచారాన్ని బట్టి ఖైరుద్దీన్ అనే అడ్వొకేట్ 18 ఏళ్ళ కుమారుడు వహీదుద్దీన్ అనే అతను, హాషింఅలీ అనే అతని మిత్రుడు (19 ఏళ్ళవాడు) కలిసి మీర్ ఆలంలో ఈదటానికి వెళ్ళారట. మోటార్ ట్యూబ్ సహాయంతో వారు చెరువులో ఈదుతున్నారట. చెరువు మధ్యలో ఉండగా ట్యూబ్ పేల్చిపోయినదట. ఫలితంగా వారు మునిగి పోయారు.

ఈ వార్త తెలిసినవెంటనే కామాటిపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రమాదస్థలానికి వెళ్ళారు. మునకలు వేయటంలో నిపుణులైన వారి సహాయం కోరటం జరిగినది.

న్యూయార్కులో రికార్డు స్థాపించిన 'పథేర్ పాంచాలి'

న్యూయార్క్, ఏప్రిల్ 20

అద్భుతమైన చలన చిత్ర కళా ఖండమని అమెరికా అంతటా కీర్తి నార్జించిన "పథేర్ పాంచాలి" న్యూయార్క్ ఫిల్మ్ ఎవెన్యూ సినిమా హాలులో గత 31 వారాలనుంచి ప్రదర్శింపబడుతున్నది. ఏప్రిల్ 19 వతేదీన సత్యజిత్ రాయ్ రెండో చిత్రం "అపరాజితా" ప్రదర్శించటానికి ఏర్పాట్లు చేయబడినవి.

ఏప్రిల్ 18 వ తేదీ నాటికి "పథేర్ పాంచాలి" ప్రదర్శన ప్రారంభింపబడి 52 వారాలు పూర్తి అయింది. అంటే ఇంతకు ముందుగల అన్ని ప్రదర్శన రికార్డులను ఇది అధిగమించింది. సైలెంట్ ఫిల్ములోజులలో 38 సంవత్సరాల క్రితం ఫిల్మ్ ఎవెన్యూ సినిమాలో విడుదలయిన జర్మన్ ఫిల్మ్ "ది కాబినెట్ ఆఫ్ గల్లిగారీ" 52 వారాలు అధికంగా "పథేర్ పాంచాలి" నడిచింది.

లాసాలో 60 వేల సైనికుల తిష్ఠ

చైనా నుంచి వేలాది కుటుంబాలను టిబెట్‌కు తరలిస్తున్నారట

సిలిగురి, ఏప్రిల్ 20

లాసా నగరం, తత్పరిసర ప్రాంతాలలో ఉన్న 50 వేల మంది టిబెటన్లను కాపాడటానికిగాను, కమ్యూనిస్టు చైనా 60 వేల మంది సైనికులను నియమించినట్టు ఇక్కడ విశ్వసనీయంగా తెలియ వచ్చినది.

లాసాలో జరుగుతున్న సంఘటనలు ఎప్పటికప్పుడు తెలుస్తున్నవని చెబుతున్న ఒక వ్యక్తి ద్వారా పైవిషయం తెలిసినది.

చైనాలో జన బాహుళ్యం హెచ్చుగా గల రాష్ట్రాల నుంచి వేల కొలదీ చైనీస్ కుటుంబాలను టిబెట్‌కు తరలిస్తున్నారనీ, సారవంతమైన భూములు వారికి ఇవ్వబడుతున్నవనీ తెలుస్తున్నది.

తిరుగుబాటుదారులని అనుమానించబడిన కొంత మంది టిబెటన్లు ఖైదీలుగా చైనాకు కొనిపోబడ్డారని కూడా పై వ్యక్తి తెలియజేశాడు.

దలైలామా జన్మించిన జామ్దో రాష్ట్రం చైనాలో కలిపివేయబడినట్టు కూడా తెలుస్తున్నది.

బొంబాయిలో సోషలిస్టుల ప్రదర్శనలు

బొంబాయి, ఏప్రిల్ 20

టిబెట్ నుంచి చైనా సేనలు వైదొలగాలని నినాదాలు చేస్తూ నేడుఇక్కడ చైనీస్ కాన్సులేట్ కార్యాలయంముందు నూరు మంది సోషలిస్టు కార్యకర్తలు ప్రదర్శనలు చేశారు.

కార్యాలయ భవనం గేట్లు మూసివేయబడిన కారణంగా కార్యకర్తలు రెండు పావురాళ్ళ ద్వారా విజ్ఞాపన పత్రాలను లోపలకు పంపించారు పావురాళ్ళ కాళ్ళకు నల్లటి గుడ్డ పేలికలు కట్టబడినవి.

కొందరు ప్రదర్శకులు కార్యాలయం ముందు గోడపై ఉన్న మావో సేటుంగ్ చిత్రంపై టొమాటోలను విసిరారు కూడా.

లాసా ప్రజల పట్ల చైనా సైనికుల మైత్రీ ప్రదర్శనం

పరిపాలక సంఘ సభ్యుని సన్మాన రూపంలో

ఖాట్మాండు, ఏప్రిల్ 20

లాసా వాసులతో చైనా సైనిక దళాల అగ్రనాయకులు ప్రస్తుతం సోదరభావాన్ని ప్రకటిస్తున్నారని నేపాళ్ళకడికి చేరిన అధికారక వార్తల వలన తెలుస్తున్నది.

ఇటీవల ఏర్పాటయిన సన్నాహక సంఘంలోని మత వ్యవహారాల శాఖ ఉపాధ్యక్షునికి గత గురువారంనాడు లాసాలో ఒక సన్మానం చేయబడినది చైనా ప్రభుత్వమే పై సన్మానానికి తగిన ఏర్పాట్లన్నీ చేసింది, పై సన్మాన సభలో సుమారు 900 మంది అధికారులున్నారు. వారిలో అధిక సంఖ్యాకులు సైనికులు.

పై సమావేశంలో ప్రసంగిస్తూ, టిబెట్‌లో విమోచనదళాలు ఉండటం వల్ల మత స్వాతంత్ర్యానికి ఒక విధమైన హామీ లభించినదని సన్మానితుడైన మత వ్యవహారాల శాఖ ఉపాధ్యక్షుడు ఉద్ఘాటించటం జరిగింది.

చైనా ప్రభుత్వోద్యోగులు, టిబెట్‌లోని విముక్తి దళాధిపతి, విమోచన దళానికి చెందిన ఉపనాయకుడు, సన్నాహక సంఘ సభ్యులు, గారిజన్ ప్రతినిధులు ఉన్న పై సమావేశానికి లాసా ప్రజల ప్రతినిధులుగా, అక్కడి ప్రాథమికపాఠశాలోపాధ్యాయులుకొందరు, మహిళా సంఘం మొదలైన సంఘాల ప్రతినిధులు కొందరు ఆహ్వానింపబడినారు.

కాలింపాంగ్‌లో చైనా గూఢచారులు

పెకింగ్‌కు వార్తలు చేరవేస్తున్నది వారే కావచ్చునని రాజ్యసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

టిబెట్ తిరుగుబాటు దారులకు కాలింపాంగ్ కేంద్రమని కాలింపాంగ్‌లో ఉన్న చైనీస్ గూఢచారులే చైనా ప్రభుత్వానికి వార్తలుపంపి ఉంటారని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

టిబెట్ పరిస్థితి, ఇండియాకు దలైలామా రాకను గురించి అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తున్న సమయంలో ప్రధాని పై విధంగా అన్నారు.

భారత దేశంలో దలైలామా మన వ్యవహారాలను స్వేచ్ఛగా నిర్వహించుకొనవచ్చునని ప్రధాని అన్నారు. "కాని ఒక దేశంలో ఉండి మరో దేశానికి వ్యతిరేకంగా రాజకీయోద్యమం సాగించటం జరగరాదు" అని ప్రధాని అన్నారు.

అంతకు ముందు శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీమతి లక్ష్మీమేనన్ కాలింపాంగ్‌లో చైనాకు వ్యతిరేకంగా ప్రదర్శనల నేటవేవీ జరగలేదన్నారు. మార్చి 24, 25న టౌన్ హాల్‌లో సమావేశాలు, మార్చి 26న ఊరేగింపుతీయటంమాత్రం జరిగిందని, ఇవన్నీ, ఎంతో ప్రశాంతంగా జరిగాయని అన్నారు.

కాలింపాంగ్ తిరుగుబాటు కేంద్రమన్న ఆరోపణను ప్రధాని నెహ్రూ ఖండించిన తర్వాత కూడా చైనావారు మళ్ళీ అదే ఆరోపణ చేయటం జరిగిందా అని శ్రీ కుంజ్రూ ప్రశ్నించగా ప్రధాని పత్రికలలో వార్తలను బట్టి చూస్తే అలాటిది జరిగిందనే అనాలని అన్నారు.

ఈ విషయంపై చైనా ప్రభుత్వానికి నేరుగా ఎందుకు వ్రాయలేదు అన్న ప్రశ్నకు ప్రధాని "సమయం వచ్చినప్పుడు అలాగే చేస్తాము" సమాధానమిచ్చారు. మొదట ఒక పత్రికా వ్యాసంలో ఈ ఆరోపణ చేయబడిందని దానికి లోక్‌సభలో జవాబు సమాధానం

(మిగత 4వ పేజీలో)

లాసా ప్రజల పట్ల చైనా సైనికుల మైత్రీ ప్రదర్శనం

పరిపాలక సంఘ సభ్యుని సన్మాన రూపంలో

ఖాట్మాండు, ఏప్రిల్ 20

లాసా వాసులతో చైనా సైనిక దళాల అగ్రనాయకులు ప్రస్తుతం సోదరభావాన్ని ప్రకటిస్తున్నారని నేపాళ్ళకడికి చేరిన అధికారక వార్తల వలన తెలుస్తున్నది.

ఇటీవల ఏర్పాటయిన సన్నాహక సంఘంలోని మత వ్యవహారాల శాఖ ఉపాధ్యక్షునికి గత గురువారంనాడు లాసాలో ఒక సన్మానం చేయబడినది చైనా ప్రభుత్వమే పై సన్మానానికి తగిన ఏర్పాట్లన్నీ చేసింది, పై సన్మాన సభలో సుమారు 900 మంది అధికారులున్నారు. వారిలో అధిక సంఖ్యాకులు సైనికులు.

పై సమావేశంలో ప్రసంగిస్తూ, టిబెట్‌లో విమోచనదళాలు ఉండటం వల్ల మత స్వాతంత్ర్యానికి ఒక విధమైన హామీ లభించినదని సన్మానితుడైన మత వ్యవహారాల శాఖ ఉపాధ్యక్షుడు ఉద్ఘాటించటం జరిగింది.

చైనా ప్రభుత్వోద్యోగులు, టిబెట్‌లోని విముక్తి దళాధిపతి, విమోచన దళానికి చెందిన ఉపనాయకుడు, సన్నాహక సంఘ సభ్యులు, గారిజన్ ప్రతినిధులు ఉన్న పై సమావేశానికి లాసా ప్రజల ప్రతినిధులుగా, అక్కడి ప్రాథమికపాఠశాలోపాధ్యాయులుకొందరు, మహిళా సంఘం మొదలైన సంఘాల ప్రతినిధులు కొందరు ఆహ్వానింపబడినారు.

పార్కింగ్ జర్నలిస్టుల వేతనాలు

కమిటి ప్రతిపాదనలు నెలాఖరులోగా సమర్పించ బడవచ్చునట

హైదరాబాద్, ఏప్రిల్ 20

భారత ప్రభుత్వం నియమించిన పార్కింగ్ జర్నలిస్టు వేతనాల కమిటీ తన తుది ప్రతిపాదనలను ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి సమర్పించగలదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

ఆ ప్రతిపాదనలను పరిశీలించటం, వాటిపై ప్రభుత్వం నిర్ణయం గైకొనటం మొదలగునవన్నీ కూడా మే 7వ తేదీ లోక్‌సభ ప్రస్తుత సమావేశం ముగియక ముందే పూర్తి కాగలవని శ్రీ నందా ఆశాభావాన్ని ప్రకటించారు.

ప్రతిపాదనలలో పెద్ద మార్పులు జేయవలసిన అవసరం ఏర్పడితే తప్ప ప్రభుత్వం నిర్ణయం గైకొనటంలో ఆలస్యం జరగదని శ్రీ నందా అన్నారు. అలాటి పరిస్థితిలో ప్రతిపాదనలను పునఃపరిశీలించవలసిందిగా కమిటీని తిరిగి కోరటం జరగవచ్చునని ఆయన సూచించారు.

జకార్తా, ఏప్రిల్ 20

పి. ఐ. ఎ. వార్తా సంస్థపైనా, జకార్తలోని వార్తా పత్రిక లన్నింటిపైనా ఇండోనేషియా సైన్యం నిషేధాలను తొలగించినది.

గలైలామా ప్రకటనపై పంచన్‌లామా వ్యాఖ్యా

హాంకాంగ్, ఏప్రిల్ 20

దలైలామా మొన్న చేసిన ప్రకటన యావత్తు తప్పులమయమనీ, యదార్థ పరిస్థితి వక్రించి వర్ణించబడినదనీ టిబెట్ పరిపాలక సంఘం అధిపతి పంచన్‌లామా నిన్న రాత్రి పెకింగ్‌లో జరిగిన ఒకవిందునందర్భంలో ప్రకటించారని నవచైనా వార్తా సంస్థ నేడు వెల్లడించినది.

దలైలామా ప్రకటనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని పంచన్‌లామా ప్రకటించారు.

దలైలామా విద్రోహులనిర్బంధంవల్ల బలవంతాన తేజపూర్‌లో ప్రకటనచేశాడని పంచన్‌లామా సహాయ అధికారి ఒకరు ప్రకటన చేశారు.

దలైలామా స్వయంగా తేజపూర్‌లో ప్రకటన చేయలేదనీ, ఎవరో బలవంతంగా చేయించారనీ పంచన్‌లామా అన్నారు.

దలైలామా తేజపూర్‌లో చేసిన ప్రకటనను గూర్చి నేడు కూడా చైనీస్ పత్రికలు ప్రస్తావించలేదు.

ఉదకమండలం, ఏప్రిల్ 20

ఉదక మండలం వేసవి కేంద్రంలో మద్రాసు అసెంబ్లీ సమావేశాలు జైరంభమైనవి. అసెంబ్లీ రాజధాధవటపా ప్రారంభం కావటం ఇదే మని పర్యాయం.

వికారినామ
సంవత్సరం
మంగళవారం, ఏప్రిల్ 21, 1959
చైత్ర శు॥ త్రయోదశి
త్రయోదశి మ॥ 8-27
ఉత్తర ఉ॥ 9-44
వర్జ్యం సా॥ 5-42 మొ॥ 7-1 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 44012
మేనేజ్ మెంట్: 4950

మంగళవారం, ఏప్రిల్ 21, 1959

దలైలామా ప్రకటన

తేజ్‌పూర్‌లో మొన్నటి దినం దలైలామా చేసిన ప్రకటనతో ఇటీవల టిబెట్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించి పెకింగ్ ప్రభుత్వం వాటిపై కప్పిన ముసుగు కాస్తా పూర్తిగా చీలిపోయినది.

ప్రధాని చౌ ఎన్ లై అన్నట్టు టిబెట్‌లో జరిగిన తిరుగుబాటు ఎవరో కొందరు అభివృద్ధి నిరోధకులు లేవనెత్తినది కాదు. చైనా పరిపాలనకు వ్యతిరేకంగా ఒక వర్గం, అనుకూలంగా మరొక వర్గం బైల్దేరి పరస్పరం మధ్య సంఘర్షణ చెలరేగగా పెకింగ్ ప్రభుత్వం దానిని విజయవంతంగా అణచివేసినట్టు ప్రకటించుటం కూడా నిజంకాదు.

టిబెట్‌లో జరిగిన తిరుగుబాటు మొత్తం దేశం అంతా ఒక యెత్తుగా జరిగినది చైనా పరిపాలనపట్ల అసంతృప్తి నానాటికి ఎక్కువయి కేవలం ఎవరో ఒక వర్గంవారు గాక మొత్తం దేశ ప్రజలంతా ప్రాణాలకు తెగించి అందులో పాల్గొన్నారు. పెకింగ్ ప్రభుత్వం పేర్కొన్నట్టు విప్లవం ఒక వర్గంనుంచి మాత్రమే వచ్చి ఉన్నట్టయితే దానిని అణచివేయటం వారికి కష్టమైన విషయం ఏమీ కాదు. దలైలామా టిబెట్ విడిచి పారిపోవలసి రావటంగానీ, దలైలామా వెళ్ళిపోయిన తరువాత కూడా అక్కడ "తిరుగుబాటుదార్లు" చైనా దళాలను ప్రతిఘటించి ఇంకా ఇప్పటికీ పోరాటం సాగిస్తుండటంగాని జరగనే జరగవు.

టిబెట్ ప్రజలు మూర్ఖులే కావచ్చు; రాజకీయంగా వెనకపడినవారే కావచ్చు; అయినప్పటికీ స్వయం పరిపాలనాధికారాన్ని చైనా అంగీకరించి ఉన్నది కనుక కమ్యూనిస్టు విధానాలు వారికి నచ్చినా నచ్చకపోయినా ఆ విషయంలో జోక్యం చేసుకొనే హక్కు చైనా ప్రభుత్వానికి లేదు.

టిబెట్ దేశం ఒక దేవాలయం లాంటిది. స్వయం పరిపాలనా సూత్రం పరికారం ఆ దేవాలయాన్ని ఇతరుల బారి పడకుండా రక్షించటం వరకే తమ బాధ్యత అయినప్పటికీ చైనా వారు దానితో సంతృప్తిపడక కమ్యూనిజం అనే భల్లూకాన్ని దానిలోకి ప్రవేశ పెట్టటానికి యత్నించారు. టిబెట్‌లో జరిగిన తిరుగుబాటు కంతకీ ఇదే ప్రధాన కారణం.

దలైలామా మొన్నటిదినం చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని విస్పష్టంగా నిరూపించడ్డాయి. 1951 లో జరిగిన స్వయం పరిపాలనా ఒప్పందాన్ని చైనా మొదటినుంచీ ఉల్లంఘించటం సాగించినదని అయన [illegible]

[illegible] రృంగా జరిగిన సంఘర్షణల్లో లోగడ అనేక బౌద్ధ విహారాలు నాశనం చేయబడటం, లామాలు చంపివేయటం జరిగిందని కూడా ఆయన వెల్లడించారు.

దలైలామా చేసిన ఈప్రకటనలతో చైనావారు చెప్పుకొంటున్న సంజాయిషీలన్నీ పూర్తిగా నీళ్ళు కారిపోయినట్టే. జరిగిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవటానికి వేరే కొత్తగా మరో కారణాన్ని సృష్టించినప్పటికీ వాస్తవిక సత్యం ఎన్నటికీ దాగదు.

ప్రస్తుతానికైతే చైనా ప్రభుత్వం పంచన్ లామాను బుజ్జగిస్తున్నది. టిబెట్ ప్రజలకు అతడు కూడా ఆరాధ్యుడే. అయితే చైనా ప్రభుత్వం అతన్ని కీలుబొమ్మగా జేసి తన లక్ష్యాన్ని సాధించుకోవటానికి ప్రయత్నిస్తే మరుక్షణంలో తిరిగి పెద్ద రక్తపాతం తప్పదు. సైనికంగా చైనా బలవత్తరమైన దేశమే. అయితే ఆయుధాలు చూపెట్టి ఒక జాతి ప్రజలను లొంగదీసుకోవటం (అది ఎంత చిన్న దేశమైనా కావచ్చు) ఎవరికీ సాధ్యంకాని పని.

కాబట్టి ప్రధాని నెహ్రూ మొన్న మద్రాస్‌లో అన్నట్టు టిబెట్ స్వపరిపాలనాధికారాన్ని అంగీకరించి ఆ విషయంలో పూర్తిహామీలు ఇవ్వటం ఒక్కటే టిబెట్ సమస్యకు పరిష్కారమార్గం.

చైనా ప్రధాని చౌఎన్‌లై గత మంగళవారంనాడు చేసిన ఒక ప్రకటనలో "పంచన్ లామా అధ్యక్షతన ఏర్పడిన నూతన పరిపాలకవర్గం టిబెట్‌లో స్వయం పరిపాలనను నెలకొల్పటానికి త్వరితగతిని చర్యలు గైకొంటుందని" ఆశిస్తున్నానని అన్నాడు పెకింగ్ ప్రభుత్వం ఉద్దేశం నిజంగా అదే అయినట్టయితే ఒక మధ్యవర్తి దేశం ద్వారా దలైలామాతో సంప్రదింపులు ప్రారంభించి బలప్రయోగం ద్వారా కాకుండా శాంతియుత పద్ధతుల ద్వారా సమస్యా పరిష్కారానికి పూనుకోవటానికి చైనావారికి ఆటంకం ఉండకూడదు.

టిబెట్‌లో చైనా "సైనిక చర్య"
జపాన్ బౌద్ధ సంఘం అధిక్షేపణ

టోక్యో, ఏప్రిల్ 18

అఖిల జపాన్ బౌద్ధసంఘం అంతర్జాతీయ కమిటీ ఈ రోజున సమావేశమై టిబెట్‌లో చైనా సైనిక చర్యలు గైకొంటున్నందుకు వ్యతిరేకతను ప్రదర్శించినది.

"టిబెట్‌లో చైనా సైనిక చర్య ప్రపంచశాంతికి, మత స్వాతంత్ర్యానికి భంగకరంగా ఉన్నదని" కమిటీ ప్రకటించినది.

టిబెట్‌లోని బౌద్ధ మఠాల ఆస్తులు యుద్ధం కారణంగా ధ్వంసమవకుండా కాపాడబడాలని, టిబెట్‌కు మతస్వాతంత్ర్యాన్నిస్తున్న చైనా, టిబెట్ ఒడంబడిక అతరాలా అమలు పరచబడాలని కమిటీ కోరినది.

"స్వశక్తిపై ఆధారపడటమే స్వరాజ్యం"
రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

స్వరాజ్యమంటే ప్రతి వ్యక్తి స్వశక్తిపై ఆధారపడటం నేర్చుకోవటమేనని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

భారత సేవక్ సమాజ్ వారి అఖిల భారత లోక్ కార్యశిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సందర్భంలో రాష్ట్రపతి పై విధంగా అన్నారు.

స్యూఢిల్లీ లేఖ:

కేంద్ర ఉద్యోగుల వేతనాలు హెచ్చించబడే అవకాశం

[మా ప్రత్యేక విఖలేఖ]

ఈ సంవత్సరం జూన్ నాటికి సమర్పింపబడనున్న కేంద్ర వేతనాల సంఘం నివేదికలో ఉద్యోగుల పరిస్థితులు అమితంగా అభివృద్ధి పరచబడాలని సిఫార్సు చేయబడినట్టు భావింపబడుతున్నది.

కొన్ని రకాల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు మరికొన్ని ప్రత్యేక వసతులు కల్పింపబడాలని కూడా పేకమిషన్ సూచించనున్నట్టు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలలో చెప్పదగినంత పెరుగుదలను పేకమిషన్ సిఫార్సుచేసి ఉండదని కూడా ఈ సందర్భంలో భావింపబడుతున్నది.

ప్రస్తుతం పేకమిషన్ తన నివేదికను తయారు చేస్తున్నది.

కమిషన్‌చేసే సిఫార్సులు దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమైన సాధనసంపత్తిని దృష్టిలో ఉంచుకుని కేయటం జరుగుతుందని ఇక్కడ భావింపబడుతున్నది

కాకపోతే, ఒకటిమాత్రం జరిగి తీరుతుంది. నెలకు 250 రూపాయల వరకు వేతనం తీసుకునే కేంద్ర ప్రభుత్వోద్యోగులకు తాత్కాలిక సహాయంగా ఇవ్వబడిన నెలకు 5 రూపాయలు శాశ్వతంగా అలాగే ఉంచటం జరుగుతుంది.

స్వల్పమైన ఆర్థికాభివృద్ధివల్ల ప్రభుత్వం సంవత్సరానికి 12 కోట్ల 50 లక్షల రూపాయలు అదనంగా వెచ్చించవలసివస్తున్నది.

ఏదేమైనా ప్రభుత్వోద్యోగులకు న్యాయాన్ని చేకూర్చటానికే పేకమిషన్ నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. తమ సిఫార్సులద్వారా దేశంలో సమర్థవంతమైన, సంతృప్తికరమైన విధానంలో ప్రభుత్వ శాఖలు పనిచేయటం జరగాలని మాత్రం కమిషన్ నిర్ధారించుకున్నట్టు అభిజ్ఞవర్గాలలో అనుకుంటున్నారు.

పేకమిషన్ సిఫారుల ఫలితంగా ప్రభుత్వోద్యోగుల పరిస్థితులు మెరుగుపడటం తథ్యమనిపిస్తున్నది సూపర్ అన్యుయేషన్ పెన్షన్ హక్కుల విషయాలపైన కూడా పేకమిషన్ కొన్ని సిఫార్సులు చేయగలదని తెలుస్తున్నది.

• • • •

నిరాయుధమైన ఉన్న భారత తేలికపాటి విమానాన్ని నాలుగు రోజుల క్రితం పాకిస్తాన్ ఫైటర్లు కూల్చివేసిన విషయం గతవారంన్యూఢిల్లీలో ప్రధాన చర్చనీయాంశంగా తయారైనది.

పార్లమెంటు సభ్యులు పై సంఘటనపట్ల అమితమయిన ఆగ్రహావేశాలు పొందారని, పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న సైనిక సహాయం భారతదేశానికి వ్యతిరేకంగా ఎలా వినియోగింపబడుతున్నది తెలియజేసే సంఘటనగా వారు దానిని భావిస్తున్నారని తెలుస్తున్నది

• • • •

పాకిస్తాన్ సైటర్లచే కూల్చివేయబడిన కేనబెరా జెట్ విమానం పోదకుడు, స్క్వాడ్రన్ లీడర్ జె. సి. సేన్‌గుప్త స్వర్గీయ నేతాజీ సుభాస్ చంద్రబోస్ కుటుంబానికి సంబంధించిన వాడని తెలుస్తున్నది.

సేన్‌గుప్త నేతాజీ సోదరుడు సురేశ్ చంద్రబోస్ అల్లుడు; శ్రీమతి శీల సెనిమిటి.

ప్రస్తుతం గుప్త ఇక్కడి సైనిక వైద్యాలయంలో చికిత్స పొందుతూ ఉన్నాడు.

పై దుష్టంఘటననుగురించి వినగానే శ్రీమతి శీలా సేన్‌గుప్త ఆగ్రా నుంచి న్యూఢిల్లికి వెళ్ళి, పార్లమెంట్ భవనంలో ఉన్న శ్రీ కృష్ణమేనన్‌ను కలుసుకోవటం జరిగింది.

శ్రీమతి శీలా సేన్‌గుప్త ఆదేరోజున ఏప్రిల్ 14వ తేదీన మరికొందరు పార్లమెంట్ సభ్యులనుకూడా కలుసుకున్నదని, వారుఆమె సెనిమిటికి సంభవించినఅపాయాన్ని గురించి వివరించారని కూడా తెలుస్తున్నది. పై సభ్యులలో ఒకరు ఆమెను ఉద్దేశించి, మీ సెనిమిటి సురక్షితంగా ఉన్నందుకు, అపాయ పరిస్థితి నుంచితేలుకుంటున్నందుకుపరమాత్మునికి మీరన్నిటిని కృతజ్ఞతాపూర్వక బాష్పధారగా సమర్పించుచూలి" అని ఓదార్చినట్టు తెలుస్తున్నది.

• • • •

గత వారంలో, ఢిల్లీ నగరంలోఉన్న వివిధ రాష్ట్రీయులు సూత్న సంవత్సరోత్సవాలను అమితోత్సాహంతో అనేక రకాల జరుపుకున్నారు.

అస్సాం ప్రజలు సంవత్సరాది వేడుక "బిహూ విరాగ్ బిహూ" అనేది పై ఆనందకార్యక్రమాలలో ఒకటి. పై కార్యక్రమం న్యూఢిల్లీలోని అస్సాం భవనంలో జరిగింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రఫుల్ల చంద్ర బరూహా పై సమావేశానికి అధ్యక్షత వహించారు.

పై ఉత్సవం 4 గంటలసేపు జరిగింది రాజధానిలోని అస్సామీస్ అందరు అందులో పాల్గొన్నారు. [illegible] ఆటపాటలతోను, నృత్య ప్రదర్శనలతోను, కావ్య గానాలతోను పై కార్యక్రమం అమిత ఆనందదాయకంగా ఉంది. బాల బాలికలు "బిహూ" నృత్య ప్రదర్శనలు జరిపారు.

ఆ రాత్రివాడి ఏర్పాటుచేసిన సాహిత్య సమారోహ కార్యక్రమంలో శ్రీయుతులు మిత్రదేవ్ మహంత, నాథాకంత బరూహాగార్లు పాల్గొన్నారు. చెరో పద్యాన్ని చదివారు.

అస్సాం ప్రభుత్వ విద్యాశాఖ ఉపమంత్రి రాధికామోహన్ దాస్, పార్లమెంట్ సభ్యులు శ్రీ లీలాధోత్రి లీలా బరూహాలు కూడా పై ఉత్సవాలలో పాల్గొన్నారు.

పామర్రులో ఆంధ్రకేసరి జన్మదినోత్సవము

పామర్రు, ఏప్రిల్ 19

శ్రీ భారతీసమితి అధ్యర్యమున ఆంధ్ర కేసరి జన్మదినోత్సవము ఏప్రిల్ 9 వతేదీన జరిగింది. సభకు శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. వీరాంజనేయులు, కాగంటి కోటయ్యగార్లు ఆంధ్రకేసరి చేయుచున్న సేవను కొనియాడి 28 సంవత్సరములు నిండి 24 వ సంవత్సరము వచ్చినందులకు తమహర్షమును వెల్లడించారు. చిరకాలము వర్ధిల్లాలని ఆంధ్రకేసరిని ఆశీర్వదించుచు తత్పక్షికా సంపాదకులయిన శ్రీ పెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రిగారి కాయ కారోగ్యైశ్వర్యం బులకొనంగ గలందులకు పరమేశ్వరుని ప్రార్థించారు.

ప్రతిభా వ్యుత్పత్తులు గల ప్రపంచ వ్యవహారవేత్త
జాన్‌ఫాస్టర్ డల్లెస్

అమెరికా విదేశాంగ మంత్రివదని నుంచి అనారోగ్య కారణం వల్ల విరమించిన జాన్‌ఫాస్టర్ డల్లెస్ గత 50 సంవత్సరాలుగా అంతర్జాతీయ వ్యవహారాలలో సుదీర్ఘానుభవం గల వ్యక్తి. యీ అర్ధశతాబ్దంగా ఆయన అత్యంత ఆసక్తితో ప్రపంచం వ్యవహారాలలో పాల్గొంటున్నాడు. 1958 నుంచి ఇప్పటివరకు అమెరికా విదేశాంగ మంత్రిగా దేశపు విదేశాంగ వ్యవహారాలలో కీలక శక్తిగా ఉంటూ వచ్చాడు.

"శాంతియుత ప్రపంచం అంటే అభిప్రాయ భేదాలను సహించగల ప్రపంచం గాని- వాటిని దౌర్జన్య పూరితముగా తొలగించ జూసే ప్రపంచం కాదు" అన్నది శ్రీ డల్లెస్ విశ్వాసం. ఆయన 1950లో వ్రాసిన "యుద్ధం లేక శాంతి" (వార్ ఆర్ పీస్) అన్న గ్రంథంలో తన ఈ ప్రజల విశ్వాసాన్ని వ్యక్తపరిచాడు. విదేశాంగ మంత్రిగా ఎన్నో ప్రపంచ సమస్యలకు శాంతియుత పరిష్కారాలకోసం ఆయన కృషి చేశాడు. ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ శ్రీ డలెస్ రాజీనామా విషయం ప్రపంచానికి వెల్లడిస్తూ ఆయన "శాంతిప్రియుడు" అని పేర్కొన్నాడు.

విదేశాంగమంత్రిగా శ్రీ డల్లెస్ ప్రపంచశాంతికి విరామమెరుగని కృషి సల్పాడు. 1958 లో జబ్బు పడేనాటివరకు ముఖ్య అంతర్జాతీయ సమావేశాలన్నిటిలోనూ అమెరికాప్రధాన ఆయనే పాల్గొంటూ వచ్చాడు. 1955 జెనీవాలో అగ్రనాయక సమావేశం జరిగినప్పుడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు శ్రీ డల్లస్ ప్రధాన సలహాదారుగా పనిచేశాడు. 1956 పెనామాలో జరిగిన అమెరికన్ రిపబ్లిక్‌ల అధ్యక్షుల సమావేశంలోకూడా శ్రీ డల్లెస్ ఈవిధి నిర్వహించారు. 1957 లో ఉత్తర అట్లాంటిక్‌సంధి రాజ్యాల ప్రభుత్వాధినేతల సమావేశంలోకూడా ప్రెసిడెంట్‌కు ఆయన సలహాదారుగా వ్యవహరించాడు. 1958 జనవరిలో జరిగిన బాగ్దాద్ సంధిరాజ్యాల సమావేశంలో అమెరికా తరఫున పరిశీలకుడుగా శ్రీ డల్లెస్ పాల్గొన్నాడు.

ఈజిప్టుమీద బ్రిటన్, ఫ్రాన్సుఇజ్రేల్ దండయాత్ర జరిపినప్పుడు 1956 నవంబరు 2 వ తేదీన శ్రీ డల్లెస్ స్వయంగా ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభకు వెళ్ళి ఆక్రమణను ఖండించి తక్షణమే పోరాటం విరమించవలసిందిగాతోకి తన ధర్మనిరతిని లోకానికిచాటాడు. ఆనాడు ఆయన ప్రసంగంలోని ఈభాగంస్వర్ణాక్షరాలతో లిఖించదగినది.

"అమెరికాకు చిరకాలమైత్రి, గౌరవాభిమానాలుగల మూడు రాజ్యాలతో, అందులోనూ రెండు మా చిరకాల [illegible]

కమ్యూనిస్టుల నాస్తికత్వానికి నిదర్శనం
టిబెట్ వ్యవహారాలపై
మలయా మాజీప్రధానివ్యాఖ్య

పెనాంగ్, ఏప్రిల్ 19

టిబెట్‌లో దలైలామాను బామయాపాలులేకుండా చేయాలని చైనా చేసిన తీవ్రప్రయత్నం కమ్యూనిస్టుల నాస్తికత్వానికి ప్రబల నిదర్శనం కాగలదని మలయా మాజీ ప్రధాని టుంకు అబ్దుల్ రెహమాన్ నేడిక్కడ ప్రకటించారు.

ప్రస్తుతంటిబెట్ ప్రజలు తమమతాన్ని నిలబెట్టు కొనటానికి, శాంతిని స్థాపించుకొనటానికి, తమ ఇష్టప్రకారం జీవితాలను గడుపుకొనటానికి మాత్రమే పోరాడుతున్నారని, పై పోరాటంలో పాల్గొనే వారందరు మతవిశ్వాసం కలవారని, టుంకు అబ్దుల్ రెహమాన్ అన్నారు,

ముస్లిం మతస్తుడైన మలయా మాజీ ప్రధాని టుంకు అబ్దుల్ రెహమాన్ నేడిక్కడ జరిగిన ఒక బౌద్ధ సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

స్వాతంత్ర్య వాయువులు పీల్చుటానికి దైవాన్ని నమ్ముకుని దలైలామాచేసిన ప్రయాణం స్వేచ్ఛాప్రియమైన దేశాల దృష్టిని ఆకర్షించినదని, ప్రస్తుతం టిబెట్‌లో సాగుతున్న వ్యవహారాలు ఏ విధంగా పరిణమించేది సాను భూతితోను, ఆందోళనతోను ప్రపంచంఅంతా పరిశీలిస్తున్నదని కూడా టుంకు అబ్దుల్ రెహమాన్ అన్నారు.

నిర్విరామ ప్రయాణంచేసి ఇండియా చేరిన దలైలామా
దారిలో కల్గిన అనుభవాలగురించి బృందం సభ్యుని వివరణ

లాసానుంచి ఇయలుదేరి దుర్గమమైన కొండ మార్గంగుండా దలైలామా బృందం కఠిన ప్రయాణం చేస్తుండగా ఒకరోజున ఒక విమానం వారువెడుతున్న దారిపైన ఎగరటం జరిగిందట.

ఆ విమానం చైనాదో, ఇండియాదో తెలుసుకోవాలని దలైలామా బృందం సభ్యులు దూరదర్శినితో చూచారట. అది భారతదేశానికి చెందిన విమానమని వారు ఆశించారట. కాని గుర్తుపట్టలేకపోయారట.

ఈ విషయాన్ని దలైలామాతో పాటు అదే రైలులోప్రయాణిస్తున్న పి. టి. ఐ. విలేఖరికి ఆయన బృందంలోని సభ్యుడొకడు చెప్పాడు.

ఈ విమానం కన్పించిన ప్రాంతం భారత సరిహద్దుకు చాలా దూరంలో ఉన్నదని, ఆ విమానం దలైలామా ఎటు నుంచి వెడుతున్నాడో కనుక్కోటానికి చైనా వారు పంపిన విమానం కావచ్చునని ఆ సభ్యుడు అన్నాడట.

లాసా నుంచి దలైలామా బయలేరిన తర్వాత రెండు రోజుల వరకు ఎక్కడా క్షణం సేపైనా ఆగకుండా పిలైనంత అధిక వేగంతో హుటాహుటీగా ప్రయాణం సాగించారని ఆయన చెప్పారు.

మొదట ఆయన నైరుతి దిశగా ప్రయాణం సాగించారు. దలైలామా, ఆయన తల్లి, సోదరి, సోదరుడు, ఇతర ప్రముఖులు గుర్రాలపైన ప్రయాణం చేశారు. సేవకులు మొదటినుంచి ఆఖరు వరకు నడిచారు. భోజన తదితర సామగ్రి అంతా కంచరగాడిదలపైన వేసుకొని వచ్చారు.

సాంగ్‌పో (టిబెట్‌లో బ్రహ్మపుత్రా) నదిపెరు నదిని దాటటానికి ఒకే ఒక యాత్రైడ్ పడవను ఉపయోగించారట. బృంద సభ్యులను, వారి సామగ్రిని, గుర్రాలు, కంచరగాడిదలను నది దాటించటానికి ఈ పడవ అనేకసార్లు తిరగవలసి వచ్చింది.

నది దాటి దలైలామా ఆగ్నేయ దిశగా ప్రయాణం ప్రారంభించారు ఆ తర్వాత జరిగిన ప్రయాణం ఎక్కువ భాగం రాత్రులలో మాత్రమే జరిగింది. పగలు నేలపై పడుకొనేవారట. కొన్నిసార్లు మాత్రం పగలు ప్రయాణం చేసి, రాత్రిళ్లు నిద్ర పోయారట.

టిబెటన్ల స్వయం పరిపాలనాధికారం
భారత ప్రభుత్వానికి జన సంఘం విజ్ఞప్తి

అలహాబాద్, ఏప్రిల్ 19

టిబెటన్ల స్వయం పరిపాలనాధికారం కలిగి ఉండేటట్టు చూడవలసిందిగా నేడిక్కడ జరిగిన ఒక సభలో జన సంఘం భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

దలైలామా పర్యటన పట్ల, ప్రస్తుతం పట్ల ఏవిధమైన నిర్బంధాలు విధింపబడరాదని కూడా జన సంఘం కోరింది

టిబెట్ సంఘటనపట్ల, టిబెట్ ప్రజల పట్ల పై సమావేశం సానుభూతిని ప్రకటించింది.

చైనా వారు టిబెట్‌ను బలప్రయోగం ద్వారా ఆక్రమించుకొనటం, టిబెట్‌ను కమ్యూనిస్టు దేశంగా మార్చాలని ప్రయత్నించటం అన్యాయమని కూడా జన సంఘం తీవ్రంగా విమర్శించింది.

[illegible] ప్రభుత్వం పంచశీల సిద్ధాంతాలను సంపూర్ణంగా ధ్వంసం చేసినదని భారతీయులు, భారత ప్రభుత్వం పై సంఘటన ద్వారా గ్రహించాలనికూడా జన సంఘం కోరింది.

డాక్టర్ అంబేద్కర్ జన్మదినోత్సవం
విజయవాడలో

విజయవాడ, ఏప్రిల్ 19

బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గ్రంథాలయము ఆధ్వర్యమున విజయవాడలోని పెజ్జోని పేటలో ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ అంబేద్కర్ అరవై ఎనిమిదవ జన్మదినోత్సవము జరుపబడెను. ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ సత్యాస్వామివారు పెజ్జోనిపేటలో డాక్టర్ అంబేద్కర్ గ్రంథాలయ నూతన భవన ప్రారంభోత్సవం చేశారు. శ్రీ డి. అంజయ్యగారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టిరి.

రాత్రి తొమ్మిది గంటలకు పెజ్జోనిపేటలో బహిరంగ సభ జరుపబడెను. సభకు శ్రీ పాటిబండ్ల దేనియల్ కవిగారు అధ్యక్షత వహించిరి. సభ శ్రీ యమ్. రాజారావుగారి ప్రార్థనగీతంతో ప్రారంభమయ్యెను. ప్రజా సేవా పత్రికా సంపాదకులు శ్రీ తుర్లపాటి కుటుంబరావుగారు సభను ప్రారంభించిరి. శ్రీ కుటుంబరావుగారు డాక్టర్ అంబేద్కర్ పతిత జాతులకు ముఖ్యంగా నిమ్నజాతులకు జేసిన సేవ భారతదేశ చరిత్రలో మరువరానిది అని, డాక్టర్ అంబేద్కర్ యే పుట్టియుండకపోతే నిమ్నజాతులు ఇప్పటి అభివృద్ధి స్థితిని పొందియు డెకివారు కారనియు స్త్రీలకు అబ్రహాం లింకన్ ఎవిధముగా సమానత్వంకొరకు పాటుపడెనో అవ్విధముగా డాక్టర్ అంబేద్కర్ భారతదేశములో కొన్ని శతాబ్దాలుగా అంటరానివారుగా చూడబడిన నిమ్నజాతులను హిందువు సంఘములో సమానముగా చూడబడుటకు తన యావజ్జీవము కృషి చేశారనియు, భారత రాజ్యాంగము రచియించినందులకు ఆయనపేరు భారత చరిత్రలో సువర్ణాక్షరములతో లిఖింపబడుననియు, ఆయన ఆశయముల కొరకు కృషిచేయుట నిమ్నజాతుల జీవిత కర్తవ్యమని ఉద్బోధించిరి. శ్రీ అన్నవరపు ప్రసాదరావుగారు ప్రాచీన భారత చరిత్రను గూర్చియు, హిందూ మత సాంప్రదాయమును గూర్చియు కూలంకషముగ వివరించి హిందూ మతమే కుల వివక్షతకు కారణమని ఉద్ఘాటించిరి. శ్రీ సత్యాస్వామిగారు ఉపన్యసిస్తూ విద్యాగంధము లేని నిమ్నజాతులను చైతన్యవంతులుగా జేయుటకై విద్యావంతులు కృషిచేయవలెనని, ప్రత్యేకించి ప్రభుత్వమువారు తగు సహాయము చేయవలెననిరి. శ్రీ దాసరి బాలస్వామిగారు డాక్టర్ అంబేద్కర్ గ్రంథాలయమును అభివృద్ధిపరచుటకు తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేసిరి. సభాధ్యక్షులు శ్రీ దేనియల్ కవిగారు అంబేద్కర్‌గారిమీద వ్రాసిన పద్యమును చదివి తమ ఆంతర్యోపన్యాసమును ముగించిరి. శ్రీ చిన్నయ్యగారి వందనములతో సభ ముగిసింది.

ఆర్డినెన్సు డిపోల పనిలో అవరోధాలు సహించబడవు
రక్షణ శాఖోద్యోగులకు కేంద్ర మంత్రి శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

సైనిక సరఫరాశాఖలోను, ఆర్డినెన్సు డిపోలలోను జరుగవలసిన పనికి భంగం కలిగించే చర్యలను వేటినీ ప్రభుత్వం సహించదని కేంద్ర రక్షణ శాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ రక్షణ శాఖోద్యోగులకు నేడొక హెచ్చరిక చేశారు.

ప్రభుత్వ శాఖల గుమాస్తాల అభివృద్ధి పరచాలని రక్షణశాఖ మంత్రి భారత ద్వితీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు.

శ్రీ కృష్ణమీనన్ పై విధంగా పై సమ్మేళనానికి పార్లమెంటు ఉద్ఘాటించటం జరిగింది సరఫరాశాఖ సభ్యుడు శ్రీ ఎన్. కేశవన్ అధ్యక్షత వహించారు.

ఆర్డినెన్సు డిపోలు దేశ భద్రతకు అత్యవసరమని, వాటి పనికి ఏవిధమైన ఆటంకం జరగరాదని, వాటిలో రాజకీయాలకు తావులేదని, క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించటం జరిగితే ప్రభుత్వం సహించదని కూడా పై సమావేశంలో శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటించారు

శ్రీ మీనన్ ఇంకా ఇలా అన్నారు "ప్రస్తుతం వివిధ రకాల ప్రభుత్వోద్యోగులమధ్య ఉన్న తేడాలు అనివార్యమైనవి. ప్రపంచ యుద్ధాలవల్ల, అధికార ప్రదానంవల్ల, రక్షణదళాల విస్తరణవల్ల అవి సంభవించినవి. వాటిలో కొన్నింటిని సరిచేయటానికి ప్రభుత్వం ప్రయత్నించింది ఏ సమస్యకైనా పరిష్కార మార్గం కనుగొనబడినప్పుడు అది నిర్దిష్టంగా ఉండగలదని చెప్పటం పొంపాటు అందులో కూడా కొన్ని దోషాలు ఉండవచ్చు. కాని, అవి అనివార్యమైనవనే చెప్పాలి. పూర్వ ప్రభుత్వాలు చేసిన పొరపాట్ల నన్నింటినీ సరిచేయటం ఏ ప్రజాస్వామిక ప్రభుత్వానికి కూడా సాధ్యం కాదు.

"ప్రభుత్వోద్యోగులకు చెందిన వివిధ సంస్థలు తమతమ మధ్యకున్న విభేదాలను విస్మరించి, తమ సమస్యలకు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనటం జరిగితే, మంత్రివర్గం తప్పకుండా దానిని పరిశీలిస్తుంది. వీలున్నంతవరకు ఆమోదిస్తుంది. కాకపోతే, ఆ ఆమోదం అన్నతి దేశ ఆర్థిక సాధన సంపత్తి అనుగుణమైనదిగా ఉంటుంది.

దేశాన్ని సమైక్య పరచేది జాతీయత ఒక్కటే. దాన్ని ధ్వంసం చేయటానికి ఎవరు ఏవిధంగాను ప్రయత్నించరాదు వివిధ రకాల ఉద్యోగులమధ్య వారు వారు నిర్వహించే కార్యకలాపాలలో తేడా ఉండటం సహజం. కాని, అందరూ కూడా, దేశాభ్యున్నతికి యథాశక్తిగా పాటుపడి తీరవలసిందే."

రక్షణశాఖ గుమాస్తాల సంఘాలు స్వయంగా సహకార సంఘాలను నెలకొల్పుకుని సహకారోద్యమాన్ని అభివృద్ధిపరచవలసినదిగా విజ్ఞప్తి చేసిరి. సభాధ్యక్షులు శ్రీ దేనియల్ కవిగారు

సంపాదకీయ లేఖలు

'క్యూ' పద్ధతి

ఆర్యా,

బస్సు ప్రయాణీకుల సంఖ్య పెచ్చుకావటంచేత స్టేట్ బస్సులకు టికెట్టు దొరకడం కొన్ని చోటులలో చాలా కష్టంగా ఉన్నది "క్యూ"పద్ధతి లేకపోవటంచేత వెనుకవచ్చినవాడు టిక్కెట్టు తీసుకోగలుగుతున్నాడు. ముందువచ్చినవాడు టిక్కెట్టు దొరకనందున ఆగిపోతున్నాడు. ఇక స్త్రీలసంగతి చెప్పనక్కరలేదు. ప్రయాణీకుల రద్దీ నానాటికి పెచ్చుతున్న ఈ రోజుల్లో "క్యూ" పద్ధతి చాలా అవసరం కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి "క్యూ" పద్ధతిని అమలులోకి తీసుకురావాలని ప్రార్థన.

కోగంటి దుర్గా మల్లికార్జునరావు
పామర్రు.

టిబెట్ సంఘటనలు
నేపాలీ ప్రజల ఆందోళనపై
కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొయిరాలా ప్రకటన

ఖాట్మండు ఏప్రిల్ 18

టిబెట్‌లో ఇటీవల జరిగిన సంఘటనల ప్రభావం నేపాలీ ప్రజలపైన అమితంగా ప్రసరించినదని నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. పి. కొయిరాలా నేడిక్కడ అన్నారు.

ఇటీవల నేపాల్‌లో జరిగిన ఎన్నికలలో నేపాలీ కాంగ్రెస్‌కు అఖండ విజయం లభించింది. త్వరలోనే శ్రీ కొయిరాల అక్కడ అధికారాన్ని హస్తగతం చేసుకోబోతున్నారు.

టిబెట్ సంఘటనలు నేపాల్‌లోని జాతీయ వాదులను ఉద్రేకింప చేసినాయని, నేపాల్ రాజకీయ రంగంలో ఉద్రిక్తంగా ఉన్నదని కూడా శ్రీ కొయిరాలా అన్నారు.

పరిస్థితులు అలా ఉన్నా తమ పొరుగున ఉన్న చైనాతో తమకు గల సంప్రదాయాద్ధమైన మైత్రీభావానికి పై సంఘటనలు భంగం కలిగించవని కూడా శ్రీ కొయిరాలా ప్రకటించారు.

టిబెట్ సంఘటనలు చిన్న దేశమైన నేపాల్‌కు ఆందోళన కలిగించటం సహజమేనని, టిబెట్

for PURE ICE-CREAM WITHOUT EGGS & POWDER

గ్రుడ్లు, పౌడరు కలపనట్టి స్వచ్ఛమైన

ఐస్ క్రీమ్

మా వద్ద కొనుడు

ది రాయల్ హోటల్

THE ROYAL HOTEL

నాంపల్లి రైల్వే స్టేషన్ ఎదుట

హైదరాబాద్

ఫోన్ నెం: 84469, 84462

(Khan & Sons)





మండుల వ్యాపారులందరికీ అమ్మబడుతున్నవి

సి. ఇ. పుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

FPY-54 TEL

కోల్ పేంట్లు దాదా అండ్ కో 88, వైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

నేడే చూడండి!

క్వాలిటీ పిక్చర్స్ వారి

నాచ్ ఘర్

(డాన్సులు గేవాకలర్‌లో)

నటీనటులు: అశోక్‌కుమార్, శుభాఖోటే, గోపీకృష్ణ, ధూమల్, కమలాలక్ష్మణ్, హెలెన్

దర్శకత్వం సంగీతం

ఆర్.ఎస్.తారా ఎస్. దత్తా

పాటలు

సాహిర్

అశోక్

హైదరాబాద్

మనోహర్

సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

—జ్యోతి రిలీజ్—

(TRUPIX)

అమెరికాలో సన్మానం పొందిన కుమారి గిరిజా అనంతనారాయణ

న్యూహావెన్, కనక్టికట్, ఏప్రిల్ 19

యేల్ యూనివర్శిటీలో విద్య నభ్యసిస్తున్న విదేశీ విద్యార్థిని డాక్టర్ అనంతనారాయణ గిరిజను న్యూహావెన్ టీచర్సు లీగ్ వారు తన ద్వివార్షిక విందులో ప్రధానోపన్యాసకురాలిగా ఆహ్వానించి సన్మానించారు.

ఈ భారతీయ డాక్టర్ యేల్ యూనివర్శిటీలో ఎంతో మంచి పేరు సంపాదించుకొన్నది ఈమె చేసిన ఉపన్యాసం కూడా ఉపాధ్యాయులందరినీ బాగా ఆకర్షించింది. సౌఖ్యప్రదంగా జీవించేటందుకు విశాల హృదయం, సంతృప్తి, సమత్వం, ఆధ్యాత్మిక చింతన ఈ నాలుగు అవసరమని చెపుతూ వీటిని ఎలా పొందాలో కూడా వివరించింది.

డాక్టర్ గిరిజ ఇక్కడ శిశు వ్యాధులను గురించి శిక్షణ పొందుతున్నది.

మద్రాసు గవర్నమెంట్ జ్ఞాపకి ఆస్పత్రిలో ఆనరరీ ఫిజీషియనుగా డాక్టరు గిరిజ పని చేస్తున్నది. ఈమె వయసు 28 సంవత్సరాలు. 1958 రోటరీ ఇంటర్నేషనల్ ఫెలోషిప్ క్రింద ఈమె యేల్ మెడికల్ సెంటరులో శిశు వ్యాధులను గురించి పరిశోధన సాగిస్తున్నది.

భారతదేశం గురించి అమెరికాలో సభ

వాషింగ్టన్, ఏప్రిల్ 19

భారతదేశం, అమెరికాలను గురించి వాషింగ్టన్‌లో జరగబోయే సమావేశంలో భారతీయ సాంఘిక, ఆర్థిక సమస్యలపై నిష్ణాతులైన నిపుణులు పాల్గొనున్నారని, అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎరిక్ జాన్‌స్టన్ తెలిపారు.

అంతర్జాతీయ, ఆర్థికాభివృద్ధి సంఘం ఆధ్వర్యాన మే నెల 4, 5 తేదీలలో జరిగే ఈ సమావేశంలో భారత, అమెరికన్ రాజకీయవేత్తలు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, భారత ఆర్థికాభివృద్ధిపట్ల స్వేచ్ఛా ప్రపంచానికి గల ఆసక్తి పరిశీలిస్తారు.

ఈ సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్; (భారతీయ ఆర్థిక వ్యవహారాల కమిషనర్ జనరల్) బి. కె. నెహ్రూ; సెనేటర్ జాన్ ఎఫ్. కెనడీ, భారత రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ కటివలనే భారతదేశంలో పర్యటించిన న్యూయార్కు మాజీ గవర్నర్ ఎవెరల్ హారిమన్; భారత దేశంలో మాజీ రాయబారి చెస్టర్ బౌల్సు; భారత ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ అశోక మెహతా, ప్రఖ్యాత ఆర్థికశాస్త్రవేత్త జగ్దిష్ భగవతీ, వాల్ట్ జాక్సన్; అమెరికాలో భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ఎడిటర్ ఫ్రాంక్ మొరేస్ ప్రభృతులు ప్రసంగిస్తారు.

రెండవరోజు సమావేశంలో భారతదేశంలో ప్రయివేటు పరిశ్రమలు, వ్యవసాయాభివృద్ధి, అభివృద్ధి పథకాలకింద అభివృద్ధివంటి అంశాలు సమస్యలపై చర్చలు జరుపుతారు.

అమెరికా విదేశ ఆర్థిక సహాయ కార్యక్రమానికి అనువర్తించే అంతర్జాతీయ ఆర్థిక సహకారానికి పటిష్టమైన పద్ధతులు అన్వేషించటం ఈ సమావేశపు మరొక ప్రయోజనం అని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో జాతీయ వాయకులు, వ్యాపారస్థులు, పెద్దపెద్ద సంస్థల అధిపతులు, పత్రికా సంపాదకులు, రచయితలు, విద్యావేత్తలు, వందితులుసహా 500 మంది రాకా పాల్గొన వచ్చునని శ్రీ జాన్‌స్టన్ పేర్కొన్నాడు.

అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి కమిటీ అధ్వర్యాన జరిగే ఈ సమావేశానికి నేషనల్ ప్లానింగ్ అసోసియేషన్, స్టాన్‌ఫర్డ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, ఆసియా ఫౌండేషన్, ఇంటర్నేషనల్ స్టడీస్ సెంటర్, మేసచుసెట్సు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలు కూడా సహకరిస్తున్నవి.

టిబెట్‌లో దలైలామా ప్రకటనపై ముసుగు

భాట్మాండూ, ఏప్రిల్ 19

లాసానుంచి తాము భారత దేశానికి తరలి రావటం ఎవరి నిర్బంధం వల్ల కాని జరగలేదని, స్వేచ్ఛగానే తాము రావటం జరిగినదని టిబెట్‌పూర్‌లో దలైలామా చేసిన ప్రకటన లాసాలను, టిబెట్‌కు చెందిన ఇతర ప్రాంతాలలోను అమ్ముకమయ్యే పత్రికల్లో ప్రచురింపబడలేదు. పెకింగ్ నుంచి, లాసా నుంచి చేయబడే రేడియో ప్రసారాలలో దలైలామా ప్రకటన గురించి ప్రస్తావించటం కూడా జరగలేదు. కాని చైనా పార్లమెంటులో నిన్న ప్రధాని చౌఎన్‌లై దలైలామా తిరుగుబాటు దార్ల నిర్బంధం వల్ల లాసా నుంచి తరలిపోవలసి వచ్చిందంటూ చేసిన ఆరోపణను మాత్రం పత్రికలు, రేడియోలు కూడా ప్రచారమిచ్చినవి.

విశాఖ వార్తలు

నాల్గవ రైల్వే వారోత్సవ సందర్భంలో, ఆగ్నేయ రైల్వే, వాల్తేరు శాఖ సాంస్కృతిక వారోత్సవాలు ఏప్రిల్ 10 నుండి 16 వరకు జరపబడినవి. ఫిడేలు వాద్యం, నాటకాభినయం, బుర్రకథలు, నృత్యము, మేజిక్, నాటకచేరీలు, విశ్రాంతి వేషధారణ మొదలగు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి. వాల్తేర్ రైల్వేస్టేషన్ విద్యుత్ దీపాలతో చక్కగా అలంకరించబడింది.

16వ తేదీన జరిగిన సభకు శ్రీ సోమయాజులు (డి. టి. యస్) అధ్యక్షత వహించి బహుమతులు పంచారు. కళాప్రదర్శనము, మహిళాసమితిచే "కన్నీరు" నాటకముతో వారోత్సవములు ముగిసాయి.

o o o

ఇతర జిల్లాలలోవలె గాక ఈ పట్టణమున శ్రీ రామలీలా ఉత్సవములు ఉగాదినుంచి ప్రారంభించి శ్రీ రామనవమితో ముగించారు ఈ తొమ్మిది రోజులు పలుచోట్ల బుర్రకథలు, పౌరాణిక వేషధారణ సెట్టింగులు, మొదలగు కార్యక్రమములు జరిగినవి

o o o

ఇటీవల నగరంలో గోషా ఆసుపత్రి స్టేడియం సమీపమున బౌడా రోడ్‌లో జరిగిన ప్రమాదములో ముగ్గురు వ్యక్తులు మరణించిరి. పోలీసు శాఖ దర్యాప్తు చేయుచున్నారు.

(మా. వి.)

విజయవాడలో వేదాంతోపన్యాసాలు

విజయవాడ, ఏప్రిల్ 20

విజయవాడ, సత్యనారాయణపురములో వేంచేసియున్న శ్రీ గంగా - అన్నపూర్ణా - విశ్వేశ్వర, ఆంజనేయ స్వామి వార్ల దేవస్థానమందు ఏప్రిల్ 15వ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీయుత దళిత వెంకటేశ్వర్లు, బి. ఎ, బి, యల్ వారి అధ్యక్షతను "జ్ఞానప్రపూర్ణి" బ్రహ్మశ్రీ మద్దూరి నాగభూషణం పంతులు, బి. ఎ, బి, యల్ గారి చే, వేదాంత భక్తోపన్యాసములు ప్రారంభింపబడెను.

"ఆయుర్వేద విశారద" హరికథా సుధానిధి బ్రహ్మశ్రీ వేమూరి శంకర శాస్త్రిగారుసభను ప్రారంభించి రిగ్వేదాంధ్రశాస్త్రి శ్రీ రామ భక్త మహాపాత్ర నాయకులు, "కవి, గాయక, నాయక, "భారతవీర" సూరిపెద్ది కృష్ణమూర్తి భాగవతార్ గారు జ్ఞానప్రపూర్ణునిగూర్చి ఉపన్యసించి, ప్రతిరోజున్నూ రాత్రి 8గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే శ్రీ వారు రచించిన "పరబ్రహ్మతత్వం" అను వేదాంత గ్రంథముల సార, ముపన్యాసములుగ వివరింప బడుననియు, భక్తులద్రవ్యముచే వారు ఉత్కృష్ట గ్రంథములు సమర్పింపబడుననియు తెలిపిరి.

నిజామాబాద్‌లో శ్రీరామనవరాత్రోత్సవాలు

నిజామాబాద్, ఏప్రిల్ 19

ఆంధ్రప్రదేశ్ అంతరంగిక శాఖామాత్యులు శ్రీ మందుముల నరసింగరావు గారు ఈనెల 15వ తేదీన నిజామాబాద్ గంజి గోశాలలో "శ్రీరామనవరాత్రోత్సవముల" సందర్భమున ఏర్పాటు చేయబడిన సంగీత కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఇందులో శ్రీ పిశాంబరాచారి, కుమారి ఆశాలత కుల్‌కర్ణి, శ్రీమతి వరలక్ష్మి పాల్గొన్నారు.

మంత్రిగారి గౌరవార్థమై తేనీటి విందు ఏర్పాటు చేయబడింది. పై కార్యక్రమముల నిర్వాహక సంఘ సమావేశకర్త శ్రీ ఐ. యస్. శర్మ మంత్రిగారిని, తదితర ప్రముఖులను ఆహ్వానించారు నిజామాబాదు కలెక్టరు, పోలీసుశాఖాధికారులు, సర్వోదయ సంఘం డైరెక్టరు శ్రీ యన్. యల్. శాస్త్రి, ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం, హైదరాబాదు మండల సమితి కార్యదర్శి శ్రీ బి. కృష్ణరాజు ఇందులో పాల్గొన్నారు.

పై ఉత్సవముల సందర్భములో ఏర్పాటు చేయబడ్డ "శ్రీరామనవరత్నమాలిక" కవితా పోటీలలో గెలుపొందినవారికి మంత్రి శ్రీ నరసింగరావు బహుమతీప్రదానం చేశారు.

భాషాప్రవీణ శ్రీ సూర్యనారాయణ శాస్త్రికి మొదటి బహుమతి, శ్రీ ఫణిభట్ల వెంకటప్పయ్య శాస్త్రికి ద్వితీయ బహుమతి, విద్వాన్ శ్రీ తిరుమల బుక్కపట్నం కృష్ణమాచార్యులకు తృతీయ బహుమతి లభించినవి. ఇతర పోటీదార్లకు వారి వారి అర్హతలనుసరించి బహుమతులు ఇవ్వబడ్డవి.

తర్వాత శ్రీ నరసింగరావు మాట్లాడుతూ భక్తుల సుస్థిరమైన సత్యము, ధర్మము, పెద్దలయెడల గౌరవము, ఇతరులను ప్రేమించడము మొదలగు సదాచారముల పాటించి శ్రీ రామచంద్రుని నిజమైన భక్తులు కావాలన్నారు.

తెలంగాణా ప్రాంతీయ హిందీ సమ్మేళనం

సన్నాహాలు సమాప్తి

(మా విలేఖరి)

కమ్మం, ఏప్రిల్ 19

ఈనెల 27 తేదీన యిక్కడ పెద్దయెత్తున జరుగనున్న తెలంగాణా ప్రాంతీయ హిందీప్రచార సమ్మేళనానికి యేర్పాట్లన్నీ పూర్తిఅయినవి.

నిన్న సాయంత్రం ఆహ్వానసంఘం శ్రీ సుగ్గల అక్షయలింగం గుప్తగారి అధ్యక్షతన సమావేశమై, సమ్మేళన కార్యక్రమము రచరాలు, తదితర విషయాలనుగురించి చర్చించి నిర్ణయాలు జరిపింది. ఈ సమావేశంలో రాష్ట్రహిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మ ప్రత్యేకంగా పాల్గొని, నిర్వహణకు సంబంధించిన వ్యవహారాలను వివరించారు. ప్రస్తుతం జరిగే యీ సమ్మేళనం అయిప్రదం అయ్యేలా అంతా కృషిచేయాలన్నారు.

ఈ జిల్లాలో హిందీ భాషాప్రచారం ఇతోధికంగా జరగడానికి తీవ్రకృషి చేయాలని ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ సుగ్గల అక్షయలింగంగుప్త విజ్ఞప్తి చేశారు. హిందీసంఘంనమిత్తం, ప్రత్యేకంగా, ఒక భవనాన్ని శాశ్వతంగా నిర్మించడానికి, ఈ సమ్మేళనం సందర్భంగానే, ప్రయత్నాలు ప్రారంభించాలనీ, స్థలసేకరణనిమిత్తం, పురపాలక సంఘంవారిని, అర్థించాలని శ్రీ గుప్త అన్నారు.

భవననిర్మాణ విషయంలో సభ్యులు తమ ఆమోదం తెలిపారు సమ్మేళన కార్యక్రమం యీ దిగువవిధంగా నిర్ణయించబడింది:

27 తేదీఉదయం 8-30 గంటలకు ప్రార్థనగీతం, అనంతరం, శ్రీ వసంతరావ్ తుల్జాపూర్కర్ హిందీగీతంపాడగారు దక్షిణభారత హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ మోటూరు సత్యనారాయణగారు, సమ్మేళనానికి అధ్యక్షత వహిస్తారు. ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం, సందేశములు, తరువాత శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు, సమ్మేళనం ప్రారంభిస్తారు. కార్యదర్శి నివేదిక శ్రీ వేమూరి ఆంజనేయశర్మ సమర్పిస్తారు. శ్రీయుతులు బొమ్మకంటి సత్యనారాయణరావు, ఉగం వెంగళరావు, శ్రీమతి టి. లక్ష్మీశాంతమ్మ ప్రసంగిస్తారు. సాయంత్రం సంగీత కార్యక్రమాల సమావేశానికి, శ్రీ స్వామి రామానందతీర్థ, అధ్యక్షత వహిస్తారు. రాష్ట్రమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రారంభిస్తారు.

బహిరంగసభలో శ్రీయుతులు కె. వి. నరసింగరావు, మాడపాటి నరసింగరావు, బి. పాండురంగారావు, ఉన్నవ రాఘవాచార్యులు, శ్రీ పాలకృష్ణయ్య, వేమూరి ఆంజనేయశర్మ, శ్రీలం సిద్ధారెడ్డి, ఉరుపుటూరి రాఘవాచార్యులుగార్లు ప్రసంగిస్తారు.

రాత్రి 9 గంటలకు పంచభాషా కవి సమ్మేళనం, జరుగుతుంది. దీనికి శ్రీ కాళోజీ అధ్యక్షత వహిస్తారు; మంత్రి డి. సంజీవయ్యగారు ప్రారంభిస్తారు హిందీలో శ్రీయుతులు కమలప్రసాద్ కమల్, నాగేశ్‌గార్లు, తెలుగులో శ్రీయుతులు కాళోజీ నారాయణరావు, శ్రీనివాస సోదరకవి వెంకటాచార్యులు, ఉర్దూలో శ్రీయుతులు సర్వర్ డుంబా, శాబ్, కన్నడభాషలో శ్రీ హనుమంతాచార్యోపాధ్యాయ, మరాఠీలో శ్రీ వసంతరావ్ తుల్జాపూర్కర్ తదితర ప్రముఖకవులు బాలామంట పాల్గొంటారు. రాత్రి 11-30 గంటలకు ఆహ్వానసంఘ కార్యదర్శి కృతజ్ఞతలతో సమ్మేళనం ముగుస్తుంది.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉప్పుగూడ్ హైదరాబాద్.

సోమవారం 20-4-59

సన్నబియ్యం పా॥	70-0-0	81-0-0
,, లో॥	65-0-0	70-0-0
దొడ్డు బియ్యం	55-0-0	57-0-0
బియ్యం అక్కుళ్ళు	57-0-0	59-0-0
19 నం. బియ్యం	56-0-0	58-8-0
గొట్టె బియ్యము	49-0-0	50-0-0
జల్ల శోన్నలు	38-8-0	42-0-0
చపి ,,	33-0-0	36-0-0
పచ్చ ,,	34-0-0	35-0-0
పసుపు	75-0-0	82-0-0
ఎర్రకందులు చి॥	48-0-0	58-8-0
పెసలు	55-0-0	65-0-0
మినుములు	52-0-0	59-0-0
శనగలు	47-0-0	48-0-0
ఉలవలు	37-0-0	37-11-0
తెల్లము	55-0-0	61-0-0
మిర్చి	200-0-0	244-0-0
చింతపండు	100-0-0	122-0-0
ఉల్లిగడ్డ	8-0-0	1[illegible]-0-0
గోధుమలు	78-0-0	80-0-0
ఎర్రగోధుమలు	67-0-0	68-0-0
మక్క ,,	71-0-0	72-0-0
కుసుమలు	49-0-0	50-0-0
నువ్వులు	85-0-0	105-0-0
ఇలాతిపబుకు చి॥	63-0-0	66-0-0
ఇలాతిపబుకు పె॥	92-0-0	98-0-0

పంచాయతీ ఎన్నికలు

దేవరకొండ తాలూకాలో కొన్నిచోట్ల సోషలిస్టుల విజయం

దేవరకొండ, ఏప్రిల్ 19

దేవరకొండ తాలూకాకు చెందిన పేర్యాల, బండమీద్మాపురం, కొండముల్లెపల్లి, తుమ్మలపల్లి, ముప్టిపల్లి, గుమ్మడపెల్లి, కైలాపల్లి, నెరడగుమ్ము గ్రామపంచాయతీలకు సోషలిస్టు అభ్యర్థులు పోటీలేకుండ ఎన్నికైనట్లు తాలూకా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి తెలుపుతున్నారు.

జాన్ ఫాస్టర్ డల్లెస్

[2వ పేజీ తరువాయి]

నాన్ని రూపొందించి, ఆమోదించటం 1954 లో ఆగ్నేయాసియా రక్షణకు సంధి ఏర్పాటు; 1955 నాటి ఫార్మోజా శిక్షణ; మధ్య ప్రాచ్య సిద్ధాంతం వంటివి కలవు.

శ్రీ డల్లెస్ ఒక ప్రెస్బిటేరియన్ మతాధికారి కొడుకు. ఆయన వంశానికి చిరకాలంగా విదేశాంగవ్యవహారాలతో సంబంధం ఉన్నది. అమెరికా విదేశాంగ మంత్రి పదవిని ఆయనతో కలిపి ఆయన వంశీకులు ఇంతవరకు ముగ్గురు అలంకరించారు.

ప్రెసిడెంట్ బెంజమిన్ హారిసన్ కాలంలో జాన్ ఫాస్టర్ డల్లెస్ తాత అయిన జాన్ క్యు. డల్లెస్ విదేశాంగ మంత్రిగా పనిచేశాడు. జాన్ ఫాస్టర్ మేనమామ రాబర్టు లాన్సింగ్ వుడ్రో విల్సన్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు మంత్రిగా చేశాడు.

1907 లో శ్రీ డల్లెస్ తన తాత వెంట నెదర్లాండ్సు వెళ్ళి 1907 లో జరిగిన ద్వితీయ హేగ్ శాంతి మహాసభలో చైనా ప్రతినిధి వర్గానికి ఎటాషీగా పనిచేశాడు. అప్పుడు డల్లెస్ ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న 19 సంవత్సరాల కుర్రవాడు.

తన 30వ ఏటనే ఆయన గొప్ప న్యాయవాదిగా అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించెను. మొదటి ప్రపంచ యుద్ధానంతరం 1919 లో వెర్‌సెయిల్సు శాంతి మహాసభలో ప్రెసిడెంట్ విల్సన్‌కు సహాయదారులుగా వెళ్ళిన అయిదుగురిలో ఈయన ఒకరు. రాజకీయ వ్యవహారాల కోసం అమెరికా ప్రభుత్వం ఈయనను ఇట్లా తన ప్రాక్టీసు అవతల పెట్టించి తీసుకు వెళ్ళిన సందర్భాలు ఎన్నో ఉన్నవి.

1945 లో సాన్ ఫ్రాన్సిస్కోలో ఐక్యరాజ్య సమితి స్థాపన సందర్భంగా జరిగిన సమావేశానికి అమెరికా ప్రతినిధి వర్గంలో శ్రీ డల్లెస్ ఒక సభ్యుడుగా ఉన్నాడు. 1946, 1947, 1948, 1950 సంవత్సరాలలో సమితికి అమెరికా ప్రతినిధివర్గాలలో ఆయన ఉన్నాడు. 1948 లో ఆయన అమెరికా ప్రతినిధివర్గానికి శాశ్వతాధిక వాయకుడుగా పనిచేశాడు. పనకంటే ముందు అమెరికా విదేశాంగ మంత్రులుగా ఉన్నవారికి ముగ్గురికీ ఆయన సలహాదారుగా పనిచేశాడు. 1946 లో జెనీవ్సుకీ, 1947 లో మార్షల్ కీ, 1948 లో ఎచిసన్ కీ సలహాదారుగా పనిచేశాడు.

అమెరికా విదేశాంగ శాఖకు ఒక సంవత్సరంపాటు సలహాదారుగా పనిచేసిన తరువాత, 1951 లో జపాన్ శాంతి సంధి సంప్రతింపులు జరపటానికి రాయబారి హోదాలో ప్రత్యేక ప్రతినిధిగా నియమితుడైనాడు. ఆ పదిహేను సెప్టెంబరు నెలలో సాన్ ఫ్రాన్సిస్కోలో జపాన్ శాంతి ఒప్పందంమీద సంతకాలు జరిగినవి.

శ్రీ డల్లెస్‌కి న్యాయవాద రంగపట్ల, రాజకీయ మంత్రాంగ రంగంపట్ల అభిమానం. ఆయన ప్రెస్బిటేరియన్ చర్చిగా మత విషయాలలో బాగా పాల్గొంటుంటారు. అమెరికాలో నిజమైన చర్చిల జాతీయ కౌన్సిల్ వ్యవహారాలపట్ల ఆయనకు ఆసక్తి మెండు 1940 లో ఈ సంస్థ సుస్థిరమైన, న్యాయబద్ధమైన స్వేచ్ఛ గురించి ఏర్పాటుచేసిన కమిటీకి ఆయనను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో శాంతికోసం చర్చ నాగించిన ఉద్యమంలో పాల్గొని అయిదు దీర్ఘ సంవత్సరాలకాలం కృషి చేశారు. తన జీవితంలో కెల్లా ఆ అయిదు సంవత్సరాలు అత్యంత తృప్తికరమైనవి కాలమని ఆయన అనుకొంటుంటాడు.

"యుద్ధం అనివార్యం ఏమీ కాదు అందుకు ఏదో ఒకటి చేయవచ్చును" అని ఒక సందర్భంలో శ్రీ డల్లెస్ వ్రాశాడు ఆయన జీవిత చరిత్ర పరిశీలిస్తే శాంతికోసం ఆయన ఏదో ఒకటి చేయటానికి ఆయన తనను తాను అంకితం చేసుకున్నాడని అవగతమవుతుంది.

ఆముదాలు	62-8-0	63-0-0
పత్తిగింజలు	37-0-0	37-8-0
నూనె (సే॥128)	17-14-0	—
కందిపప్పు పె॥	88-0-0	90-0-0
కందిపప్పు చి॥	84-0-0	74-0-0
మినపపప్పు	71-0-0	76-0-0
పెసరపప్పు	86-0-0	90-0-0
శనగపప్పు	69-0-0	...
సిరిశనగపప్పు	68-0-0	...
లంకపప్పు	59-0-0	90-0-0
ధనియాలు	105-8-0	128-12-0
ఇలాతికాయ	66-0-0	68-0-0

ఆంధ్ర జనత

బుధవారం, ఏప్రిల్ 22, 1959

హైదరాబాద్ (ఎ)

405.4 మీ [740 కిలోసై]

ఉ॥ 6-30 సుప్రభాత (గ్రా. 6) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 పి సోమేశ్వరరావు: వీణ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మహిళా సమాజం 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 వార్తా సమీక్ష: నిలయ విద్వాంసులు 1-50 తెలుగులో వార్తలు 2-00 జీనత్ బేగమ్: ఘజల్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటన 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 "ముషాయిరా" రేడియో నివేదిక 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆదాన్ ప్రదాన్ హిందీ మహాకవులు: మైథిల్ శరణ్ విద్యాపతి, ప్రసంగం: రామమూర్తి రేణు 7-30 చర్చవేదిక, మనః పరివర్తనకు సాధనము శాసనమా? దైవభయమా? చర్చ (మద్రాస్ నుంచి రిలే) 7-45 సుగమ్ సంగీత్, జీనత్ బేగమ్ 8-00 పంచరు: నాటిక [మద్రాస్ నుండి రిలే] 8-30 ఢిల్లీనుండి రిలే, 8-50 సుగమ్ సంగీత్ [గ్రా. 8.], 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు 9-30 వి.వి. పాటన్‌కర్: హిందూస్థానీ గాత్ర సంగీతము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-15 ప్రసార సమాప్తి

80.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుశోభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్యసంగీతము 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 పి సోమేశ్వరరావు: వీణ (హైదరాబాదునుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 12-30 మహిళా సమాజం (హైదరాబాదునుండి రిలే) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 లలిత సంగీతం (స్టూడి.) 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 చర్చవేదిక (మద్రాస్ నుండి రిలే) 7-45 పిల్లల పాటలు (స్టూడి.) రచన: సత్యనారాయణరావు, నిర్వహణ: సి. శాంతారావు 8-00 పంచరు: హాస్యనాటిక [మద్రాస్ నుండి రిలే] 8-30 జాతీయ కార్యక్రమము డా. సంపూర్ణానంద: ప్రసంగం 8-50 విలాయత్ ఖాన్: సితార్ [గ్రా. 8.] 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 శాస్త్రీయ కచేరీ 9-30 శ్రీరామ జననం: హరికథ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నగరంలో నేడు

శ్రీరామ నవమి మహోత్సవ సందర్భంగా సికింద్రాబాదులో చిత్రపటాకిసు వద్ద ఉదయం 7-గంటలకు "వేదపారాయణ" 8-గం అభిషేకము, శ్రీమద్రామాయణ పారాయణ, సహస్రనామార్చన, 11- గం. లకు "శ్రీ రామ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం" సాయంత్రం 6-గం "బుర్రకథ" భక్త బందనార్ శ్రీమతి సరోజనీదేవి & పార్టీ. శ్రీ నటరాజ నాట్యమండలి 9-30 "హరికథ" శ్రీ కృష్ణ రాయబారము బ్ర॥ శ్రీ అక్కిపెద్ది శ్రీరామశర్మ భాగవతార్ గారు, విజయవాడ.

న్యూఢిల్లీకి శ్రీనెహ్రూ పునరాగమనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

ప్రధాని శ్రీ నెహ్రూ మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో పర్యటన ముగించుకుని నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

7వ సంయుక్త వారం!

కార్తికా ఫిల్మ్స్ సమర్పించు

అదాలత్

పద్మశ్రీ నర్గిస్, ప్రదీప్‌కుమార్

ప్యాలెస్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్

(TRUPIX) - మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల -

14వ దిగ్విజయ సంయుక్త వారం!

శ్రీ జీ ప్రొడక్షన్స్ వారి

అమర్ దీప్

జమరుద్ మహల్-హైదరాబాద్

ఆటల సమయాలు: 6-15, 9-30

6వ వారం: విజయ-లాతూర్ 2వ వారం: హనుమాన్-రాయచూర్

(TRUPIX) —జగత్ పిక్చర్స్ రిలీజ్—

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

రిపబ్లిక్ ప్రొడక్షన్స్ వారి

పెళ్లిసందడి

నాగేశ్వరరావు, అంజలి, సరోజ, చలం, సి.ఎస్. ఆర్, గుమ్మడి, రమణారెడ్డి, ఎస్. బాలసరస్వతి

సాగరు హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 6-00, 9-30

అశోక్ నిజామాబాద్ మార్కండేయ వరంగల్

(Trupix) —చక్రమియా రిలీజ్—

మీ వ్యాపార కేంద్రాలను, మీ గృహాలను

సంరక్షించుకొనటానికి

చార్ మినార్

అస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సును ఉపయోగించుడి

చూడటానికి ఇంపుగా ఉండటం, చౌక ధరలకు దొరకటం, ఎటువంటి ఇంటికైనా అనువు - ఉండటం చార్ మినార్ అస్‌బెస్టాస్ ప్రొడక్టుల ప్రత్యేకతలు

మీ అవసరాలన్నింటికీ చార్ మినార్ సిస్టర్న్, దక్కన్ స్లాట్ షీట్లు, పైపులు, తదితర ఎక్సెసరీ

ఖమ్మం రాజకీయ మహాసభ

నాయకులచే ఏర్పాట్ల పరిశీలన

ఖమ్మం, ఏప్రిల్ 19

ఈ నెల 25, 26 తేదీలలో యిక్కడ జరుగనున్న ప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభల యేర్పాట్లు త్వరితంగా చురుకుగా సాగుతున్నాయి. యేర్పాట్లని పరిశీలించే నిమిత్తం ఈ నెల ప్రారంభంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి, రాజ్యసభ సభ్యులు శ్రీ యస్. పరోత్తమరెడ్డి తదితర ప్రముఖులువచ్చి సంతృప్తిని వెల్లడించి వెళ్ళారు.

పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు కూడా ఇటీవల మహాసభల యేర్పాట్లను గురించి, యిక్కడికి వచ్చి శ్రద్ధగా పరిశీలించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. వెంగళరావు, కార్యదర్శులు శ్రీ హీరాలాల్ మోరియా, సిద్ధారెడ్డి తదితర ఆహ్వాన సంఘ సభ్యులు మంత్రికి అన్ని యేర్పాట్లను స్వయంగా వివరించారు.

ప్రతినిధుల సమావేశం నిమిత్తం పెద్ద యెత్తున పందిళ్ళు నిర్మించబడుతున్న బాలికోన్నతపాఠశాల ఆవరణాన్నీ, బహిరంగసభ స్థలాన్నీ అక్కడి నివేదిక నిర్మాణ వ్యవహారాల్ని మంత్రి శ్రీ నరసింగరావు తనఖీ చేశారు. 2500మంది ప్రతినిధులూ, అతిథుల నిమిత్తం ప్రత్యేకంగా స్థానిక వర్తక సంఘ భవన ప్రాంగణంలో యేర్పాటవుతున్న వసతులనూ భారీ చలువ పందిళ్ళనూ మంత్రి చూచారు. ఆయా స్థలాలలో చాలా చేపువుండి, జరుగుతున్న కార్యక్రమాలని గురించి శ్రీ నరసింగరావు చాలా ఉపయోగకరమయిన సూచనలిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ సమావేశాల నిమిత్తం జరిగే స్థాయిలో యేర్పాట్లు జరుపటం ఆహ్వాన సంఘ ఆశయం అని శ్రీ బలగం వెంగళ రావు వివరించారు. యేర్పాట్ల విషయంలో మంత్రి శ్రీ నరసింగరావు సంతృప్తి వెల్లడించారు. యేర్పాట్లలోనూ, ఇతర విధాలా కాంగ్రెస్ కార్యకర్తలంతా శ్రమశక్తితో, ఉత్సాహంతో నిర్విరామంగా కృషిచేసి జయప్రదం చేయాలని అన్నారు.

మహాసభల్లో పాల్గొనడానికి సుమారు రెండువేలమంది ప్రతినిధులైనా రాగలరనీ, ఒకలక్షమంది వరకైనా ప్రేక్షకులు రాగలరనీ అంచనా వేయబడుతూ, అందుకు తగినయేర్పాట్లు చురుగ్గా ఆహ్వానసంఘం సాగిస్తోంది. మరో అయిదారు రోజుల్లో ఆహ్వానసంఘం తన యేర్పాట్లని పూర్తిచేయ గలుగుతుందని తెలుస్తోంది.

—మా. వి.

మద్రాసులో అమెరికన్ లఘు పరిశ్రమల ప్రదర్శనం

మద్రాసు, ఏప్రిల్ 19

అమెరికన్ లఘు పరిశ్రమల ప్రదర్శనం సెప్టెంబరు ఒకటవ తేదీనుంచి బంగాళ మైదానంలో జరుగుతుంది. ఈ ప్రదర్శనం భారత దేశంలో ఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయి నగరాలలో చూపటానికి ఉద్దేశింపబడింది.

ఇటీవల హైదరాబాద్‌లో రాయబారి బంకర్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనం దక్షిణ భారతంలో ఎక్కడో ఒకచోట చూపబడగలదన్న ఆశాభావం ప్రకటించారు. శ్రీ బంకర్ హైదరాబాదులో మాట్లాడుతూ ఈ ప్రదర్శనాన్ని గత డిసెంబరు, జనవరి నెలల్లో న్యూఢిల్లీలో 6 లక్షల మంది ప్రజలు తిలకించారని చెప్పినారు

పూర్తి అపరేటింగ్ యూనిట్లు(లఘు పరిశ్రమలని)-కొని వందల రూపాయలతో జరిగేవి మొదలుకాని దాదాపు కోటి రూపాయలు చేసేవి కూడా ఇందులో ఉన్నవి. ఆహారాన్ని ప్రాసెస్ చెయ్యటం, లోహపుపని, వడ్రంగం, ట్రాన్సుపోర్టు నంరక్షణ, దుస్తుల తయారీ, చేతిపని పరికరాలు, పనిముట్లు వగైరా ఇందులో చూడవచ్చును.

ఈప్రదర్శనములో లఘువ్యాపార సామగ్రి శాక, సారశక్తిని అనేక వనులకు ఉపయోగించుకొనటానికి వీలు కలిగించే ఏర్పాట్లు కూడా ఉన్నవి. ఈ రంగంలో భారత శాస్త్రజ్ఞులు చాల ప్రముఖమైన కృషి చేస్తున్నారు.

గాంధీజీ "సర్వోదయ" భావానికి అనుగుణంగా ఈ ప్రదర్శనం అమెరికాలోనూ, ఇండియాలోనూ లఘుపరిశ్రమలు నిత్యాధిక ఉద్యోగావకాశాలు కల్పించటంలోనూ వైయక్తిక ఉత్పాదన శక్తి పెంపునలకు, వ్యష్టి ఆదాయానికీ, దేశ అర్థికాభివృద్ధికీ ఎట్లా తోడ్పడగలవో నిరూపించ యత్నిస్తుంది.

భద్రాచలంలో సీతాకల్యాణం

కొత్తగూడెం, ఏప్రిల్ 20

ఏప్రిల్ 17 వ తేదీన భద్రాచలంలో జరిగిన సీతాకల్యాణ మహోత్సవంలో రమారమి 14 వేల మంది యాత్రికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పరంగా ధాన్యం వ్యాపారం

ధరల స్థిరత్వాన్ని సాధించటం ప్రధాన కర్తవ్యమని కేంద్ర ప్లానింగ్ మంత్రి వివరణ

అహమ్మదాబాద్, ఏప్రిల్ 20

ధరల స్థిరత్వాన్ని సాధించటం, ఉత్పత్తి దారుకు న్యాయమైన ప్రతి ఫలం ముట్ట చెబుతూనే కొనుగోలు దారుకు సరసమైన ధరకు ఆహార ధాన్యాలను లభింప జేయటం, ప్రభుత్వ ధాన్యం వ్యాపార పథకం ప్రధాన లక్ష్యాలని కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీ లాల్ నందా నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో వివరించారు.

ప్రభుత్వ పరంగా జరిగే వ్యాపారంలో లాభాలు రాబట్టటాన్ని ప్రభుత్వం వ్యతిరేకించటం లేదనీ, అయితే ప్రస్తుతం కృత్రిమంగా దినదినం మారుతున్న ధాన్యం ధరల స్థిరత్వాన్ని సాధించటం ప్రధాన కర్తవ్యంగా పథకం రూపొందించ బడుతున్నదనీ ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల ధరలు స్థిరపడితే తత్ఫలితం ప్రణాళిక బద్ధంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలపాలన్నింటికీ ఉపకరించగలదని భావించ బడుతున్నట్టు ఆయన తెలియ జేశారు.

మూడవ ప్రణాళిక ప్రమాణాన్ని ఊహించి చెప్పటానికి ఆయన నిరాకరించారు.

అయితే మూడవ ప్రణాళికలో పరిశ్రమలకు కేటాయించబడే మొత్తం మిగతా మొత్తాలకంటె హెచ్చుగా ఉండటం తథ్యమని ఆయన అన్నారు.

సహకార సేద్యం

సహకార సేద్యం నేడు కొత్తగా ప్రవేశపెట్టబడుతున్న సిద్ధాంతం కాదనీ, మొదటి ప్రణాళికలోనే ఈ విషయమై ప్రస్తావన ఉన్నదనీ, అయితే ప్రస్తుతం దానికే మరింతగా ప్రాధాన్యం ఇవ్వటం మట్టుకు జరిగినదనీ ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో అంగబలాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవటానికి ఈ పథకం ఉపకరిస్తుందని ఆయన అన్నారు.

సోమరులుగా ఉంటున్న జనాన్ని, కేవలం భూమి దున్నటంలోనే గాక పోయినా, అందుకు సంబంధించిన విషయాలలో ఉపయోగించుకొన వచ్చునని ఆయన అన్నారు.

గ్రామీణుల మానసిక ప్రవృత్తి అనుగుణంగా ఉన్న ఈ సమయమే సహకార సేద్యాన్ని ప్రారంభించటానికి అనువైన కాలమని ఆయన అన్నారు.

కార్పొరేషన్ స్పోర్ట్స్ పోటీలు

హైదరాబాద్, ఏప్రిల్, 19

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విద్యాకమిటీ అధ్వర్యంలో నగరంలో స్పోర్ట్స్ పోటీలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ పోటీలు ఏప్రిల్ 25 వ తేదీనాడు ప్రారంభమవుతాయి. ఎంట్రీలు పంపుకోటానికి ఏప్రిల్ 22 ఆఖరు తేదీ.

ఉత్తమ శారీరక సౌష్టవంకల వ్యక్తికి "శ్రీ హెచ్. ఎమ్. సి." అని బిరుదు ఇవ్వబడుతుంది. నగరంలోని శారీరక శిక్షణ కేంద్రాలవారు ఏప్రిల్ 30 తేదీలోగా హెచ్. ఎమ్. సి. పబ్లిసిటీ ఆఫీసర్ వద్దకు ఆఫీసు పనిచేసే రోజులలో పోటీదారులను పంపవచ్చును.

నర్సింగ్‌ప్రసాద్ జైస్వాల్ త్యాగబుద్ధి

హైదరాబాద్, ఏప్రిల్ 19

ఆసఫ్‌నగర్ నియోజక వర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ నర్సింగ్‌ప్రసాద్ జైస్వాల్ తాము ఎన్నికైన పక్షంలో తాను నభ్యుడి తమకు లభించే జీతాన్ని, ఇతర అన్నిఫాలభత్యాలను తమ నియోజక వర్గంలోని బీదవారి సహాయార్థం వినియోగిస్తామని ప్రకటించారు.

ఇంతకు పూర్వం శ్రీ జైస్వాల్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో నభ్యుడుగా కొన్ని సంవత్సరాల పనిచేశారు. తాని అప్పుడుకూడా తమకు లభించే ఫీసును ఆర్థిక ఇబ్బందులలో ఉన్నవారి సహాయార్థం వినియోగించారేకాని స్వంత ఖర్చులకు వినియోగించుకోలేదు.

డాక్టర్ బి.ఎన్. కౌల్ జోర్డాన్‌లో ఐక్యరాజ్య సమితిఅధికారిగానియామకం

ఐక్యరాజ్య సమితి, ఏప్రిల్ 17

బెల్జియమ్‌లో పూర్వం భారత రాయబారిగా పనిచేసిన డాక్టర్ బి. ఎన్. కౌల్ జోర్డాన్‌లోని ఐక్యరాజ్య సమితి సాంకేతిక సహాయ బోర్డులో శాశ్వత ప్రతినిధిగా నియమింప బడినట్టు నేడిక్కడ ప్రకటించ బడినది.

లాలా లజపత్‌రాయ్ రచన ప్రతి

అమెరికాలో భారత రాయబారికి బహూకరణ

న్యూయార్కు, ఏప్రిల్ 19

1914-1917 మధ్యకాలంలో అమెరికా, జపానులలో వర్తమానిస్తూ, తన జీవితాన్ని గురించీ, తాను చేసిన సేవను గురించీ లాలా లజపత్‌రాయ్ వ్రాసిన 50 పుటల వ్రాతప్రతిని ఈ వేళ ఇక్కడ వల్లిక్ లైబ్రరీవద్ద భారతీయ రాయబారి శ్రీ ఎమ్ సి. ఛాగ్లాకు సమర్పించడం అయింది.

ప్రస్తుతం వైకింగు ప్రెస్సుకన్సల్టింగు ఎడిటరుగా పని చేస్తూన్న లాలా లజపత్‌రాయ్ స్నేహితుడు శ్రీ బి. డబ్ల్యు. హెచ్స్‌కు ఈ వ్రాత ప్రతిని పంపుతూ ఇలా వ్రాశారు:- "మీ ఇవప్పెట్టెలో ఈ కరవును భద్రంగా దాచవలసిందని కోరుతున్నాను. ఇందులో చాలా ముఖ్యమయిన వ్రాత ప్రతి ఒకటి ఉంది."

భారతీయ రాయబారి వ్రాతప్రతిని స్వీకరిస్తూ, ఇంతకాలం దానిని భద్రముగా దాచినందుకు శ్రీ హెచ్స్‌కు లైబ్రరీకి హృదయపూర్వకంగా కృతజ్ఞత తెలియజేశారు.

రాయబారి ఈ వ్రాతప్రతిని భారతజాతీయ ప్రాచీన పత్రాలయానికి పంపుతారు.

కాలింపాంగులో గూఢచారులు

[1 వ పేజీ తరువాయి]

మిచ్చామని ప్రధాని అన్నారు. కాలింపాంగ్‌లో గూఢచారులున్నారనటానికి అది తిరుగుబాటు కేంద్రమనటానికి ఛేదముంది. "అక్కడ గూఢచారులు లేరని నేననను. నిజం చెప్పాలంటే ఈ వార్తలను నైనాకు అందజేసింది కాలింపాంగ్‌లో ఉన్న వారి గూఢచారులేనని నేను అనుకొంటున్నాను" అని ప్రధాని అన్నారు.

శ్రీ కె. హెచ్. జోషి ప్రశ్నకు శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధాన మిస్తుండగా జోక్యం కలుగజేసుకొని ప్రధాని టిబెట్‌నుంచి ఇండియాలో ఇంతమంది మాత్రమే ప్రవేశించాలని పరిమితి విధించే ఆలోచనేదీ ప్రభుత్వానికి లేదన్నారు.

ఇండియాలో ఆశ్రయంపొందిన టిబెట్ వారు నైనాకు ఇబ్బందికలగ్గించే పనులేవీ చేయమని హామీ ఇచ్చారా అని శ్రీ ఎమ్ హెచ్. సాముయెల్ అడిగారు.

నెహ్రూ:- అలా చేయరనే ఆశిస్తున్నాం.

దలైలామాకు ఏమేమి "హక్కులు సౌకర్యాలు" కల్పిస్తారో తెలపాలని శ్రీ వి. కె. ఢాగే కోరారు.

"హక్కులు, సౌకర్యాలు" అనటంలో నభ్యుని భావమేమిటో కాని దలైలామా సుఖంగానూ, భద్రంగానూ ఉండటానికి ముస్సూరీలో ఏర్పాట్లు చేయబడుతున్నాయి" అని ప్రధాని అన్నారు.

శ్రీ రోహితదేవ్ ప్రశ్నకు సమాధానమిస్తూ మత వ్యవహారాల విషయంలో దలైలామాకు సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందని, ప్రధాని చెప్పారు. రాజకీయ వ్యవహారాలలో అలాటి స్వేచ్ఛ ఇవ్వటం కష్టమన్నారు.

అప్పుడు శ్రీ కుంజ్రూ ఇంగ్లండ్‌లో ఆశ్రయం ఇచ్చినవారికి తమ భావాలను ప్రచారం చేసుకోటానికి, ఆయుధాలు సేకరించటానికి, యుద్ధ సన్నాహాలు చేయటానికి కూడా అనుమతి ఇవ్వబడిందన్న విషయం ప్రధాని దృష్టికి తెచ్చారు.

శ్రీ నెహ్రూ:- ఇది చేయనిస్తాం ఇది చేయనివ్వం అని ఖండితంగా చెప్పటం కష్టం. కొన్నిటికి అనుమతి ఇవ్వటం జరుగుతుంది, మరికొన్నిటికి జరగదు.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road Hyderabad, Editor: K S, Subrahmanyam

కృత్రిమ ప్రోటీన్ల ఉత్పత్తి

అమెరికన్ శాస్త్రవేత్తల ఉపన్యాసం

బాస్టన్, ఏప్రిల్ 20

రసాయనిక లక్షణాలలో సహజ ప్రోటీన్లలాగానే ఉండే కృత్రిమ (సింథటిక్) ప్రోటీన్లను ఇద్దరు అమెరికన్ రాసాయనిక శాస్త్రవేత్తలు తయారు చేశారు. అతి సూక్ష్మ జీవులకు ఆహారంగా ఉపయోగించబడిన ఈ పదార్థం మానవులకు పనికి వచ్చే కృత్రిమ ఆహారోత్పత్తికి కూడ తోడ్పడుతుందేమో పరీక్షిస్తున్నారు.

ప్రథమ ప్రయోగం విజయవంతమవటం చేత, జట్టు, గోళ్లు, ఉన్ని, పట్టు, కొమ్ము, హార్మోన్లు, ఎన్‌జైమ్, మొదలైన ప్రకృతి సిద్ధమైన ప్రోటీన్లకు సమానగల ఈ కృత్రిమ ప్రోటీన్లను కూడా ఇన్ని రకాలుగా ఉత్పత్తి చేయటం సాధ్యమవుతుందని శాస్త్రజ్ఞులు విశ్వసిస్తున్నారు.

ఇటీవల (ఏప్రిల్ 9 న) జరిగిన అమెరికన్ కెమికల్ సొసైటి 135 వ జాతీయ మహాసభల్లో, ఫ్లారిడా యూనివర్శిటీలో రీసెర్చి అసిస్టెంటు కవోరూ హళాదా, ఈ యూనివర్శిటీ కెమిస్ట్రీ ప్రొఫెసరూ, దాని ఓషియానోగ్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరూ అయిన డాక్టర్ నీల్సన్ డబ్ల్యు. ఫాక్స్ ఈ పరిశోధన గురించి ఇట్లా నివేదించారు.

ఈ రసాయనిక సమస్యలు పరిష్కరింపబడిన తర్వాత, ప్రకృతి సిద్ధంగా లభించిన ప్రోటీన్ల కంటే బలవర్ధకమైన వాటిని ఉత్పత్తి చేయ వీలవుతుంది. ఈ లక్ష్య సిద్ధికై అప్పుడే రెండు పద్ధతులు కూడా జరిగినవి.

1955లో షికాగో యూనివర్శిటీ శాలూకు డాక్టర్ జాన్సీ ఎల్. మిల్లర్ అమినో యాసిడ్లను తాను తయారు చేసినట్లు తెలిపారు. క్లిష్టమైన ప్రొటీన్ మాలిక్యూళ్ళ సమన్వయానికి యాసిడ్లు పనికి వస్తవి. ప్రపంచం పుట్టిన నాటి తొలి వాతావరణంలో ఉండే వని భావింపబడిన గ్యాసులను ఏకం చేసి వాటిని విద్యుత్ ఆఘాతాలకు, పిడుగుపాటు, ఉష్ణం తదితర రేడియేషన్లకు సరి చేయటం వల్ల ఈ యాసిడ్లు ఉత్పత్తి చేశాయన.

ఇక రెండవ ప్రయత్నం ఏమిటంటే అమినో యాసిడ్ల మిశ్రమాన్ని మూడు గంటల సేపు ఇంచుమించు 350 ఫారన్‌హీట్- డిగ్రీల వేడిలో వెచ్చ చేయటం మూలంగా అమినో యాసిడ్‌ను, ప్రొటీను పదార్థంగా తయారు చేయటం అన్నారు శ్రీ ఫాక్స్.

అమినో యాసిడ్లు అస్పార్టిక్ యాసిడ్‌నూ గ్లూటామిక్ యాసిడ్‌ను మిశ్రమం చేసి వాటిని వేడిచేయటం వల్ల సింథటిక్ ప్రొటీన్‌ను ఉత్పత్తి చేయవచ్చునని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. గత శతాబ్దంగా అమినో యాసిడ్లను వేడిచేయటంద్వారా కారు, తదితర అనవర పదార్థాలు మాత్రమే తయారవుతూ ఉన్నవి.

భద్రాచలంలో మరొక సత్రం

9 లక్షల వ్యయంతో నిర్మింపబడనున్నట్టు శ్రీ లక్ష్మయ్య నాయుడుగారి వెల్లడి

కొత్తగూడెం, ఏప్రిల్ 20

9 లక్షల రూపాయల వ్యయంతో భద్రాచలంలోని శ్రీరామాలయం వద్ద ఒక సత్రం త్వరలోనే నిర్మింపబడుతుందని హిందూ ధర్మాదాయాల బోర్డు కమిషనర్ శ్రీ పి. లక్ష్మయ్య నాయుడుగారు నేడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడి చేశారు.

సూత్న సత్ర నిర్మాణంతో పాటు, ప్రస్తుతం ఉన్న సత్రానికి మరి 12 గదులు చేర్చబడతాయని కూడా శ్రీ లక్ష్మయ్య నాయుడుగారన్నారు

భద్రాచలం ఆలయం మెట్లు ఎత్తుగాను, చాలా సన్నంగాను ఉండటంవల్ల వాటిని మరమ్మతు చేయటానికి కూడా సంకల్పింపబడినట్టు శ్రీ లక్ష్మయ్యనాయుడుగారు తెలియపరిచారు.

తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుగారు త్వరలోనే భద్రాచలం రానున్నారని, వారు ఆలయాన్ని పరీక్షించి, చేయవలసిన మార్పులను సూచిస్తారని కూడా శ్రీ లక్ష్మయ్య నాయుడుగారు అన్నారు

ప్రిటోరియా, ఏప్రిల్ 20

వివిధ జాతులకుచెందిన 61 మందిపై హింసాచర్యలకు పూనుకొన ప్రయత్నించారని ప్రభుత్వం చేసిన నేరారోపణను నేడిక్కడ ప్రత్యేక న్యాయస్థానం కొట్టివేసినది.

ప్రభుత్వం ముద్దాయిలపై ఆరోపణలే ఉండవలసినది కాదని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

1956 వ సంవత్సరం డిసెంబర్ నెలలో అరెస్టు కాబడిన 156 మందిలో పై 61 మంది ఉన్నారు. పై 156 మందిపైన లోగడ నేరారోపణలు ఉపసంహరింపబడి మళ్ళీ 91 మందిపై హింసా నేరాలు మోపబడినవి.

చేనేత వస్త్రాల అమ్మకంపై రిబేటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 20

చేనేత వస్త్రాల అమ్మకంపైన ప్రస్తుతం ఇవ్వబడుతున్న రిబేటును మరికొంత కాలంపాటు అమలులో ఉంచటమా లేక ఆ ద్రవ్యాన్ని చేనేతకు సంబంధించిన ఏదైనా మరొక అభివృద్ధి కార్యక్రమానికి వినియోగించటమా అన్నది వచ్చే నెల మద్రాసులో జరుగనున్న చేనేత పరిశ్రమ చర్చాగోష్ఠిలో ప్రధాన విషయంగా పరిగణింపబడుతుందని తెలుస్తున్నది. ధోవతులు, చీరలు తయారు, చేనేత మగ్గాలకు రిజర్వు చేయబడాలనే అంశం కూడా పై చర్చా సమావేశంలో ప్రాధాన్యత వహించగలదని భావింపబడుతున్నది.

మద్రాసు ప్రభుత్వం పైచర్చా గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్, మైసూర్, కేరళ ప్రతినిధులు, మద్రాసు ప్రతినిధులు కూడా పైసమావేశంలో పాల్గొంటారు. ప్రస్తుతం అమలులో ఉన్న రిబేటు విధానానికి స్వస్తి చెప్పి, ఆ మొత్తాన్ని చేనేత పరిశ్రమకు సంబంధించిన మరొక అభివృద్ధి కార్యక్రమానికి వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అఖిల భారత చేనేత సలహా సంఘానికి సూచించినట్టు ఈ సందర్భంలో భావింపబడుతున్నది.

ప్రముఖ జర్నలిస్టు ఉషానాథ్ సేన్ మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

పూర్వపు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా (ఇప్పటి పి.టి.ఐ.) మాజీ మేనేజింగ్ ఎడిటర్, ప్రముఖ జర్నలిస్టు సర్ ఉషానాథ్ సేన్ ఈ రోజు ఉదయం ఇక్కడ తమ 79వ ఏట మృతి నొందారు.

శ్రీ ఉషానాథ్ గత కొంతకాలంగా అస్వస్థులై ఉన్నారు. శ్రీ ఉషానాథ్ ఎ.పి.ఐ.ని స్థాపించటంలో స్వర్గీయ కె. సి. రాయ్‌కు చాలా తోడ్పడ్డారు. 1930, 1931 లో శ్రీ ఉషానాథ్ లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ చర్చలను రిపోర్టు చేశారు. గత యుద్ధకాలంలో ఆయన భారత ప్రభుత్వానికి పత్రికా వ్యవహారాల ప్రధాన సలహాదారుగా పనిచేశారు. 1944లో ఆయనకు బ్రిటిష్ ప్రభుత్వం సర్ బిరుదును ఇచ్చినది.

పోలీసు కాల్పుల ఫలితంగా నలుగురి మరణం

ముజఫర్ పూర్ జిల్లాలోని అఖ్తా గ్రామంలో సంఘటన

పాట్నా, ఏప్రిల్ 20

ముజఫర్ పూర్ జిల్లాలోని అఖ్తా గ్రామంలో నిన్న పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా నలుగురు వ్యక్తులు మరణించారు.

సాయుధులైన రెండు ముఠాలవారి మధ్య ఘర్షణ జరగకుండా, గుంపును చెదరగొట్టటానికిగాను పోలీసులు కాల్పులు జరపటం సంభవించినది.

గ్రామంలో హత్యలు, దోపిడీలు చాలా జరిగినట్టు చెప్పబడుతున్నది కాల్పులు జరిపినప్పటికీ గుంపు చెదిరిపోవటానికి ఇష్టపడటం లేదు. పల్లె ప్రాంతమంతా విపరీతమైన ఉద్రిక్త వాతావరణం వ్యాపించినది.

కొత్తగూడెం, ఏప్రిల్ 18

1958-59 సంవత్సరంలో ఖమ్మం జిల్లానుంచి విశాల రూపంలో వసూలు చేయాలనుకున్న 16 లక్షల రూపాయలలోను 5 లక్షల రూపాయలు సింగరేణి బొగ్గుగనుల కార్మికులు, యజమానులు సమకూర్చారని జిల్లా కలెక్టర్ పి. సి. శేషు ఇటీవల ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో వెల్లడి చేశారు.

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

ఎ.వి.ఎమ్. వారి

బాయ్ బేవె



అశోక్‌కుమార్, శ్యామా

ప్రధాత్-హైదరాబాద్

అలంకార్-సికిందరాబాద్

ఆటల సమయాలు: 6-15, 9-30

(Trupix) —కర్ణాటక రిలీజ్—

విజయవంతమైన 4 వ సంయుక్తవారం!

అమృతాంబ పన్నిన వలలో చిక్కుకుని, మధువుకు దాసుడైపోయాడు. దాసీఫలితం వెంటనే కనబడింది ఒకప్పుడు మధువుపాన చేసిన కంఠం యిప్పుడు అపస్వరాలనే పలుకి తోంది

శారదా వారి

జయభేరి

నాగేశ్వరరావు, అంజలి, నాజుసులోచన, గుమ్మడి, రేలంగి, శాంతకుమారి

కమల్ రాజేశ్వర్ రామా రమేశ్

హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్ నిజామాబాద్

(TRUPIX) — నవయుగ రిలీజ్ —

5వ దిగ్విజయ సంయుక్త వారం!

దీప్ అండ్ ప్రదీప్ వారి

ఏక్ షోలా

మాలాసిన్హా, ప్రదీప్‌కుమార్, నజీర్ హుస్సేన్, ధూమల్, బేబీనాజ్, శుభాఖోటే, ఎస్. కె. ప్రేమ్

రాయల్ టాకీస్—హైదరాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!

విఠల్ ప్రొడక్షన్స్ వారి

జయ + విజయ

(మహాత్తర జానపద చిత్రరాజం)

కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల, మిక్కిలినేని, ముక్కామల, బాలకృష్ణ, ఎ. వి. సుబ్బారావు

చిత్రటాకీస్ సికిందరాబాద్ — పూర్ణారిలీజ్ —

రాహత్ మహల్ హైదరాబాద్

లక్ష్మి వరంగల్

శుక్రవారం 24-4-59 న ప్యాలెస్‌లో మధ్యాహ్నం 12-30కు విడుదల!

ప్రకృతి సౌందర్యం కనుల పండువగా తీయబడిన అద్భుత చిత్రం

కె. అమర్‌నాథ్ సమర్పించు

కల్ హమారా హై

(రేపు మనది)

నటీనటులు: మధుబాల, భారత్‌భూషణ్, జయంత్

ఛాయాగ్రహణం: బి. ఎన్. గంగూలి

రచన, దర్శకత్వం: ఎస్. కె. ప్రభాకర్

సంగీతం: చిత్రగుప్త

ప్యాలెస్-హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారాలు [24, 25, 26 తేదీలు]
4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
సోమవారం 27 వ తేదీనుంచి ప్రతిరోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

అజంతా-హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారాలు [24, 25, 26 తేదీలు]
3 ఆటలు: 3-30, 6-30, 9-30
సోమవారం 27 వ తేదీనుంచి 2 ఆటలు: 6-30, 9-30

(Trupix) — ద్వారకా పిక్చర్స్ రిలీజ్ —